# తానా పత్రిక

**Telugu Association of North America**

Volume - 27 • Issue - 1 • June 2019




ఐక్యత-నైపుణ్యం-పురోగమనం

# 22nd TANA CONFERENCE

## Washington DC, July 4-6, 2019

# *"Creating Equity For The Future"*
## *Since 1982*

We invest in Real Estate.
We take pride in multiplying your assets.
We stand strong on our commitment.
Let us work for you!

***My Heartiest Congratulations and Best Wishes to***

# TANA

***in its efforts to serve the social, cultural and educational needs of the Telugu community in North America and across the world!***



***Chowdary 'Charlie' Yalamanchili***
***President***


**CNC INVESTMENTS** LTD LLP

**4420 FM 1960 West, Suite 224**
**Houston, TX 77068**
**(281) 444-1585 Phone**
**(281) 444-1538 Fax**
**www.cncinvestments.com**
**charliey@cncinvestments.com**


EQUAL HOUSING OPPORTUNITY

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

**A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732**
**26233 Taft RD, Novi, MI 48374**

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

**Volume-27 Issue-1**
**June 2019**

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**

*Editor*
**Sai Brahmanandam Gorti**
Email: gorthib@gmail.com

*Associate Editors*
**Naveen Vasireddy** (India)
Email: kathanaveen@gmail.com

**Ravi Potluri** (USA)
ravicpotluri@gmail.com

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.



*President*
**Satish Vemana**
(703) 731-8367; president@tana.org

*Executive Vice President*
**Jayasekhar Talluri**
(631) 523-1999; evp@tana.org

*Secretary*
**Anjaiah Chowdary Lavu**
(770)235-2709; secretary@tana.org

*Treasurer*
**Ravi Potluri**
(267) 252-2496; treasurer@tana.org

*Joint Secretary*
**Sreekanth Doddapaneni**
(510) 593-1054

*Joint Treasurer*
**Ashok Babu Kolla**
(270) 293-0003

*Coordinator, Community Services*
**Sateesh Vemuri**
(925) 989-4536

*Coordinator, Women Services*
**Laxmi Devineni**
(732)822-2493

*Councilor-at-large*
**Vinoz Chanamolu**
(630) 608-0003

*Coordinator, Cultural Services*
**Dr. Rajesh Adusumilli**
(732) 406-6980

*Chairperson, Board of Directors*
**Chalapathi Kondrakunta**
(469) 323-8789

*Chairman, Foundation*
**Dr. Prasad Nalluri**
(409) 504-4666

*Immediate Past President*
**Dr. V. Chowdary Jampala**
(937) 475-7809

*Regional Coordinators*
**Lakshminarayana Surapaneni**
Canada - (519) 496-6500
**Mallikarjuna Vemana**
Appalachian - (646) 824-3349
**Raghudeep Meka**
Capital - (804) 490-3171
**Nagaraju Nalajula**
Mid-Atlantic - (973) 610-4385
**Harish Kolasani**
Midwest - (847)-890-3828
**Viswanath Nayunipati**
New England - (518) 951-9989
**Vidya Garapati**
New York - (732) 997-9193
**Sunil Pantra**
North - (248) 469-2349
**Rajendra Lodhisetty**
North Central - (612) 325-8488
**Chandrika Nimmagadda**
Northwest - (503) 810-2510
**Srinivas Sanga**
Ohio Valley - (614) 893-3810
**Vijay Kommineni**
Rocky Mountains - (480) 747-0348
**Seshu Babu Enturu**
South Central - (314) 583-5380
**Bharath Maddineni**
Southeast - (678) 772-1681
**Sugan Chagarlamudi**
Southwest - (972) 393-3680
**Madhu Ravela**
West - (832) 771-6464




ముఖచిత్రం
22వ తానా మహాసభల లోగో

చార్లెట్
తానా-క్యూరీ 2019
పోటీలు
21





రాజంపేటలో
ఎప్పటికీ అన్నమయ్య
వేడుకలు
17

రామాచారి
సంగీతోత్సవం
26





కప్పట్రాళ్లలో
తానా
స్త్రీ శక్తి భవన్
30

సినీ సాహిత్య
సౌరభాలు
45





Curie-TANA 2019
Competitions
22

## ఇంకా...


| | |
|---|---|
| Editorial | ... 05 |
| President Message | ... 07 |
| TANA Board of Directors Chairman Message | ... 09 |
| TANA Foundation Donation Form | ... 10 |
| TANA Foundation Chairman Message | ... 11 |
| Message from Chairman TANA Board of Directors | ... 12 |
| TANA Board of Directors | ... 13 |
| TANA Executive Committee | ... 14 |
| Regional Co-Ordinators | ... 15 |
| కవిత: నేనొక చిరుకొమ్మను -కె. శివారెడ్డి | ... 37 |
| కథ: నేను... తను... అతను -కొట్టం రామకృష్ణారెడ్డి | `... 38 |
| మోటర్‌బైక్ పై యూరోలాగ్ -శ్రీ బసాబత్తిన | ... 52 |
| కొసరి పాటల కొసరాజు -చంద్రహాస్ | ... 56 |
| పుస్తక సమీక్ష: క్రీడాకథ - ఫణి ప్రసన్నకుమార్ | ... 64 |



# సంపాదకీయం

తానా పాఠకులకీ, సభ్యులకీ అందరికీ మెమోరియల్ డే శుభాకాంక్షలు!

సరిగ్గా ఏడాది క్రితం తానాపత్రిక సంపాదకునిగా బాధ్యత స్వీకరించాను.

ఒక నెల మినహాయించి, దాదాపు అన్ని నెలలూ పత్రిక వచ్చింది.

ఫలానా తేదీకే పత్రిక రావాలన్న నిబంధన మేం పెట్టుకోలేదు.

కానీ క్రమం తప్పకుండా పత్రిక వచ్చిందన్న సంతోషం వుంది.

ఈ పత్రిక నిర్వహణలో ఇంకా కొంతమంది సహకారం ఉంది.

వెబ్ విభాగం చూసే సుజల్, రాహుల్ యర్రా, రవి పొట్లూరి... వీరందరూ తలో చెయ్యి వేయడం వలనే ఈ పత్రిక మీ ముందుకు వస్తోంది.

సాహిత్యానికి తానా పెద్ద పీట వేస్తుంది. జులై తానా మహా సభల్లో సాహిత్య విభాగంలో అనేక కార్యక్రమాలు ఉంటాయి.

సాహితీ ప్రియులంతా తప్పక విచ్చేయండి...

అభినందనలతో...

సాయి బ్రహ్మానందం

**acer data labs inc.**

*Bright Minds ...... Ace Performances!!!*

## Why Acer Data Labs Inc

- Extensive industry expertise
- Innovation in Operations Synergistic work culture
- Committed to employee development
- Effective and timely communications
- Client Focused – we listen and respond to their needs
- Ethics – a basic tenet – as we say, we do!
- Collaboration with Vendors & Partners - strength of alliances
- 24 Hr Issue Resolution – to Employees,to Clients
- Mutual Success - when our clients/employees grow, we grow, helping us all to reach new heights
- Business controls is everyone's responsibility
- Proven Track record of 100% placements

Knowledge+Competency+Spirit

... Our math for your edge

## About Acer Data Labs Inc

Headquartered in Novi, MI, Acer Data Labs Inc Inc is a certified global IT Services and Solutions Company operating out of 2 locations worldwide in US and Asia. Acer Data Labs Inc has 2 offshore development centers in the India (Bangalore, Hyderabad) an off site Development and Training facility in Detroit, MI.

## Capabilities

A company genuinely on the fast track, Acer Data Labs Inc provides advanced information technology solutions and consulting services to a host of corporate clients in the Banking, Finance, Insurance, Telecom, Health-care, Manufacturing & Utilities, Retail & Distribution and Government sector. Acer Data Labs Inc provides its customers several delivery options such as onsite, offsite, near shore and offshore, to pick and choose from, depending on their internal goals and objectives.

So whether it means configuring or customizing or implementing & supporting applications, Acer Data Labs Inc has just the crucial configuration – the bandwidth, the people, the attitude - to give you that demonstrable edge.

We have many ongoing and new projects across the US and are looking for experienced/ non-experienced (Training is offered) IT professionals for the same.

## We need professionals specializing in:

.Net, SharePoint, Java, AWS, Tibco, Salesforce, Adobe AEM, DevOps, Teradata, DataStage, WebSphere, WebLogic. We are also organizing training for H1B transfers and OPT/CPT candidates at our training locations in US – Detroit, MI. In case you feel the need to undergo training prior to starting work, please go through the information below

We encourage candidates with Masters Degree in any branch of Engineering/ Technology to apply. Registration starts now at our corporate office.

The training duration may vary from 2 weeks– 6 weeks depending on the technology opted for. The training includes paid accommodation and living expenses, and well designed curriculum, certifications, Interaction with certified trainers, Mock interviews, lab support, Real time simulated projects and 24x7 Backend support.

## Training frame work:

- Certified trainers
- Certifications
- 24X7 Backend support
- Real time projects
- Mock interview sessions
- Lab support
- Paid expenses

**To learn more, visit us at www.acerdatalabs.com or contact Ph: 571-606-9919,**
Email:hr@acerdatalabs.com
43155, Main St, Suite 2212C–2, Novi, MI 48375

Copyright © 2010 Acer Data Labs Inc Inc.

Acer Data Labs Inc.



# President's Message

**SATISH VEMANA**
***President***

తానా పాఠకులకీ, సభ్యులకీ అందరికీ మెమోరియల్ డే శుభాకాంక్షలు!

కాలం కళ్ళ ముందే దొర్లిపోతుంది. ఇప్పటికీ నిన్న మొన్ననే సెయింట్ లూయిస్‌లో తానా వేడుకలు జరిగినట్లుగానే ఉంది.

గత రెండేళ్ళలో తానా ద్వారా ఎన్నో సహాయ కార్యక్రమాలు నిర్వహించాం. ఎంతోమంది కార్యకర్తలూ, సభ్యులు తమ సొంత పనిలా భావించి ఈ సహాయ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

తానా అధ్యక్షుడిగా ఈ రెండేళ్లూ గడపడం నా అదృష్టం.

తానా ద్వారా ప్రజోప కార్యక్రమాలు చేయడం నాకు దక్కిన వరం.

నా ఈ విజయం వెనుక చాలామంది వున్నారు. ఇలాంటివి ఏ ఒక్కరివలనా అయ్యేవి కావు.

ఇది సమిష్టి విజయం.

జూలై 4-6 తేదీలలో వాషింగ్టన్ డి.సి.లో తానా మహాసభలు జరుగుతాయి.

మీరందరూ కుటుంబసమేతంగా విచ్చేసి తానా మహాసభలు దిగ్విజయంగా జరపాలని తానా కార్యవర్గం తరపున ఆహ్వానిస్తున్నాను. తానా మీదీ, మాదీ, మనందరిదీ.

ఈ మహాసభలకి అనేకమంది ప్రముఖులు విచ్చేస్తున్నారు.

ఎన్నో జనరంజకమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

మీ అందర్నీ తానా మహాసభల్లో పాల్గొనమని ఆహ్వానిస్తున్నాను.

రండి... తరలి రండి... ఇవి మన కుటుంబ వేడుకలు.

మీరందరూ తానా మహాసభలకి విచ్చేస్తారని ఆశిస్తూ...

మీ
సతీష్ వేమన

# WE ARE LOOKING for FRANCHISEE PARTNERS

CURIE LEARNING
*learning with the leader ...*



Curie Learning is a leading provider of customized after school learning programs for students Pre-K through high school.

**Our Programs:**

- K to Grade 7 Advanced Math & English program
- Specialized coaching for Magnet / Gifted and Talented School Entrance
- SAT / PSAT / ACT Specialized Coaching
- Creative English Writing
- Competitive Math Coaching
- S T E M Programs and other Academic Camps

## OTHER LOCATIONS

| | |
|---|---|
| Gainesville - VA | gainesville.va@curielearning.com |
| Ellicott City - MD | ellicottcity.md@curielearning.com |
| German Town - MD | germantown.md@curielearning.com |
| Edison - NJ | edison.nj@curielearning.com |
| Exton - PA | exton.pa@curielearning.com |
| Cumming - GA | curie.atlanta@gmail.com |
| Frisco - TX | frisco.tx@curielearning.com |
| Troy - MI | troy.mi@curielearning.com |
| Plymouth - MN | plymouth.mn@curielearning.com |
| Richmond - VA | richmond.va@curielearning.com |
| Apex - NC | apexcurie@gmail.com |
| Sunnyvale - CA | sunnyvale.ca@curielearning.com |

**To know more about franchisee opportunity write to :**

**rao@curielearing.com**

**or call on**

**703 582 0436 or 703 762 6120**

**Corporate Centers**

HERNDON.VA : herndon.va@curielearning.com
SOUTHRIDING.VA : southriding.va@curielearning.com
ASHBURN.VA : ashburn.va@curielearning.com

www.curielearning.com

**One stop solution for your child's academic needs...**



# Message from Chairman TANA Board of Directors

ప్రియమైన తానా కుటుంబసభ్యులకు నమస్కారం!

వేసవికాలం వస్తుందంటే మనందరికీ ఒకటే హడావిడి. బడి సెలవల సందడి, వేసవి విడిది అతిథులు, మరియు బేసి సంవత్సరం కావటంతో తానా మహాసభలు. జులై 4, 5 మరియు 6 తేదీల్లో వాషింగ్టన్ డి.సి.లో జరగనున్న తానా 22వ మహాసభల ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఐఖ్యత, నైపుణ్యం, పురోగమనం ప్రధానాంశంగా నిర్వహిస్తున్న ఈ సంబరాలలో ఎప్పటిలాగే మీరంతా ఉత్సాహంగా పాల్గొని జయప్రదం చేయాలని ఆహ్వానిస్తున్నాను.

తానా 2019-2021 నాయకత్వాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాలుగు దశాబ్దాలకి పైగా చరిత్ర ఉన్న తానాలో మొదటిసారిగా పాలకమండలి, కార్యనిర్వాహక వర్గం మరియు ఫౌండేషన్‌లోని అన్ని నాయకత్వ పదవులకు పోటీ లేకుండా ఎన్నికలు జరగడం చాలా ఆనందంగా ఉంది. కీలకమైన పదవులకు కూడా ఈసారి అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికవడం విశేషం. నామినేషన్ల బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించిన నామినేషన్లు మరియు ఎన్నికల కమిటీ ఛైర్మన్ శ్రీ కనకంబాబు ఐనంపూడి, సభ్యులు శ్రీ ఆంజనేయులు కోనేరు, శ్రీ రాజా ముత్యాల గార్లకు కృతజ్ఞతలు. ఎన్నికలు ఏకగ్రీవం అవడానికి కృషి చేసినవారందరికీ ధన్యవాదాలు. నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేస్తున్నాను.

తానా సంస్థ దీర్ఘకాలిక ప్రణాళికలలో భాగంగా మిగులు నిధుల నుంచి రెండు మిలియన్ డాలర్స్‌ను సర్టిఫికెట్ ఆఫ్ డిపాజిట్, మ్యూచువల్ ఫండ్స్ రూపంలో పెట్టుబడి చెయ్యటం జరిగింది. ఈ విషయంలో ఎనలేని కృషి చేసిన ఇన్వెస్టుమెంట్ కమిటి ఛైర్మన్ శ్రీ కుమార్ నందిగంగారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మీ అందరి సహకారంతో, అభిమానంతో, ఆదరణతో తానా దినదినానికి బలపడుతూంది. ఇబ్బడి ముబ్బడిగా కొత్త సభ్యులు చేరి తానాను బలోపేతం చేస్తున్నారు. కొత్త కొత్త వినూత్న ప్రజాదరణ పొందుతున్న కార్యక్రమాలను చేపట్టి, సమాజసేవలో ముందంజలో వున్న తానా, మిగతా అన్ని తెలుగు సంఘాలకు మార్గదర్శకంగా వుండటం మనందరికి గర్వకారణం.

చలపతిరావు కొండ్రగుంట
పాలకమండలి అధ్యక్షులు

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ______________________________

Address: ______________________________

Email Address:______________________ Phone:______________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ______________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ______________ (Payable to TANA Foundation)

Credit Card Number: ______________________________

Billing Address: ______________________________

CV Code: __________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***



# Message from Chairman TANA Foundation

Dear fellow TANA volunteers,

It has been a pleasure of serving people through TANA for the past 15 plus years and 8 plus years through TANA foundation.

TANA foundations been doing great initiatives and serving people living in America as well as in both the Telugu states in India.

The CPR program initiated by me last year was a great success. we are able to Train several thousands of students, police as well as teachers. we are planning to reach 1005 schools in coming 5 years with the help of TANA in association with Indian resuscitation council. As many of you know more than 475000 people die each year from cardiac arrest. More than 1million Indians die in India each year from the cardiac arrest. Our goal is to help prevent some of these deaths by educating the first responders, teachers as well as the students.

I thank all the TANA donors, volunteers as well the leadership for their help in support the cause.

TANA foundation continue to support scholarship programs, operation envision, Varadhi projects for the past several years. I fore see a great acceleration these projects in the new upcoming new leadership.

My sincere wishes to all the new leadership.

Sincerely,

**Prasad Nalluri,** MD
Chairman, TANA Foundation

# TANA BOARD OF DIRECTORS



**Chalapathi Kondrakunta**
*Chairman*



**Jagadish Prabhala**
*Secretary*



**Sagar Malisetti**
*Treasurer*



**Dr. V. Subbarao Uppuluri**
*Director*



**Dr. Nagendra Srinivas Kodali**
*Director*



**Harish Koya**
*Director*



**Satish Vemana**
*Ex Officio Member*
*President*



**Dr. Chowdary Jampala**
*Ex Officio Member*
*Past President*



**Jayasekhar Talluri**
*Executive Vice President*



**Anjaiah Chowdary Lavu**
*Ex-Officio Member*
*Secretary, EC*



**Ravi Potluri**
*Ex-Officio Member*
*Treasurer, EC*



**Dr. Prasad Nalluri**
*Ex-Officio Member*
*Foundation Chairman*



**Srinivas Lavu**
*Ex-Officio Member*
*Foundation Secretary*



**Ramakanth Koya**
*Ex-Officio Member*
*Foundation Treasurer*



**Hema C Kanuru**
*Ex-Officio Member*
*Foundation Jt. Secretary*

# TANA EXECUTIVE COMMITTEE



**Satish Vemana**
*President*



**Jayasekhar Talluri**
*Executive Vice President*



**Dr. Chowdary Jampala**
*Past President*



**Anjaiah Chowdary Lavu**
*Secretary*



**Ravi Potluri**
*Treasurer*



**Sreekanth Doddapaneni**
*Joint Secretary*



**Ashok Babu Kolla**
*Joint Treasurer*



**Dr. Rajesh Adusumilli**
*Cultural Services Coordinator*



**Laxmi Devineni**
*Women Services Coordinator*



**Chalapathi Kondrakunta**
*Chairman Board of Directors*



**Vinoz Chanamolu**
*Councilor-at-large*




**Sateesh Vemuri**
*Coordinator Community Services*



**Dr. Prasad Nalluri**
*Chairman TANA Foundation*

# REGIONAL COORDINATORS



**Lakshminarayana Surapaneni**
*Canada*



**Mallikarjuna Vemana**
*Appalachian*



**Raghudeep Meka**
*Capital*




**Nagaraju Nalajula**
*Mid-Atlantic*



**Harish Kolasani**
*Midwest*



**Viswanath Nayunipati**
*New England*



**Vidya Garapati**
*New York*



**Sunil Pantra**
*North*



**Rajendra Lodhisetty**
*North Central*



**Chandrika Nimmagadda**
*North West*



**Srinivas Sanga**
*Ohio Valley*



**Vijay Kommineni**
*Rocky Mountains*



**Seshu Babu Enturu**
*South Central*



**Bharath Maddineni**
*South East*



**Sugan Chagarlamudi**
*Wouth West*



**Madhu Ravela**
*West*

# TANA FOUNDATION



**Dr. Prasad Nalluri**
*Chairman*

I am fortunate and would like to do something for the less fortunate

**TANA Foundation**



**Srinivas Lavu**
*Secretary*



**Ramakanth Koya**
*Treasurer*



**Hema C Kanuru**
*Joint Secretary*



**Niranjan Srungavarapu**
*Trustee*



**Anil Lingamaneni**
*Trustee*



**Dilip Kuchipudi**
*Trustee*



**Anil Kumar Veerapaneni**
*Trustee*



**Sasikanth Vallepalli**
*Trustee*



**Sivaram Yarlagadda**
*Trustee*



**Srinivasa Rao Mandava**
*Trustee*



**Ravi Mandalapu**
*Trustee*



**Satish Vemana**
*Ex-Officio, President*


Telugu Association of North America
22nd TANA CONFERENCE
July 4-6, 2019
Walter E. Washington Convention Center, Washington DC.
TANA
Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org
22nd TANA CONFERENCE
Washington DC, July 4-6, 2019
వంశీ
విజయేంద్ర ప్రసాద్
కె. రాఘవేంద్రరావు
స్వామి పరిపూర్ణానంద
కపిల్‌దేవ్
గుమ్మడి గోపాలకృష్ణ
జొన్నవిత్తుల
మేడసాని మోహన్
SATISH VEMANA
President
తానా
తారా తోరణం
రవివర్మ
సుమన్
కొరటాల శివ
జయప్రకాష్ రెడ్డి
అశ్వనీదత్
అజయ్
కమలిని ముఖర్జీ
యాంకర్ రవి
అతిరథ మహారథులతో,
వినూత్న కార్యక్రమాలతో
అంగరంగ వైభవంగా జరగబోయే
22వ తానా మహాసభలకు
మీ అందరికీ ఇదే మా సాదర స్వాగతం!
హేమచంద్ర
కౌసల్య
సింహ
దీపు
గాలిపటాల సుధాకర్
చలాకీ చంటి
బుల్లెట్ భాస్కర్
సాహితి
రామాచారి
కాలభైరవ
నోయల్
పృధ్వీ
మనీషా
దామిని
శ్రీనిధి
మౌనిమ
రండి.. ఈ వేడుకలలో మీరూ పాల్గొనండి..
జయప్రదం చేయండి...!!!
For more details, please visit :
www.tana2019.org

## రాజంపేటలో అంగరంగవైభవంగా

# 'ఎప్పటికీ అన్నమయ్య' వేడుకలు






ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆధ్వర్యంలో చైతన్యస్రవంతి కార్యక్రమాల్లో భాగంగా (జనవరి 5వ తేదీన) పదకవితా పితామహుడు అన్నమయ్య స్వస్థలం తాళ్లపాకలో తానా-తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో 'ఎప్పటికీ అన్నమయ్య' పేరుతో నిర్వహించిన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. తిరుమల శ్రీ వేంకటేశ్వరునిపై ఎన్నో వేల సంకీర్తనలు రాసి పద కవితా పితామహునిగా పేరు తెచ్చుకున్న అన్నమయ్య స్వస్థలంలో తానా అన్నమయ్యను స్మరించుకుంటూ, ఆయన రాసిన కీర్తనలను పాడుతూ, భజనలు, నృత్యాలు చేస్తూ, కోలాటాలతో చేసిన 'ఎప్పటికీ అన్నమయ్య' కార్యక్రమం రాజంపేట వాసుల్లో చిర స్మరణీయంగా నిలిచిపోయేలా సాగింది. ఈ కార్యక్రమంలో ఎంతోమంది ప్రముఖులు పాల్గొని తెలుగు కమ్యూనిటీకి తానా చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు.

ఈ వేడుకల్లో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడి) సహకారంతో దాదాపు 500మంది కళాకారులు రాజంపేట పాత బస్టాండ్ నుంచి అశ్వాల విన్యాసం, కేరళ వాయిద్యాల నడుమ, కడప కోలాటం మొదలుగు సాంస్కృతిక కార్యక్రమాలతో 55 కిలో మీటర్ల దూరంలో ఉన్న అన్నమయ్య జన్మస్థలం తాళ్లపాక వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో కళాకారులు ప్రదర్శించిన పలు కళా రూపాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ప్రదర్శన అనంతరం తాళ్లపాకలో ఉన్న 108 అడుగుల అన్నమయ్య విగ్రహం ఎదుట భారీ బహిరంగ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి, ఎమ్మెల్సీలు పయ్యావుల కేశవ్, కత్తి నరసింహారెడ్డి, తెలంగాణా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, సినీనటుడు సునీల్, నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ గాయని ఉష, తిరుమల తిరుపతి దేవస్థానం-అన్నమాచార్య ప్రాజెక్టుకు చెందిన ప్రముఖ కళాకారులు పలు భక్తిగీతాలను ఆలపించారు. ఈ సందర్భంగా









తానా ఆధ్వర్యంలో రైతుకోసం కార్యక్రమం నిర్వహించి 5000కు పైగా రైతు రక్షణ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రసంగించిన పలువురు వక్తలు తానా రైతుల సంక్షేమం కోసం కృషి చేయడం అభినందనీయమన్నారు. అన్నమయ్య థీమ్ పార్క్ అభివృద్ధికి కూడా కృషి చేయాలని, ప్రతి సంవత్సరం ఈ ప్రాంతంలో పెద్దఎత్తున అన్నమయ్య ఉత్సవాలు నిర్వహించేందుకు ప్రభుత్వంతోపాటు, తానా కూడా కృషి చేయాలని పలువురు సూచించారు.

అమెరికాలోని తెలుగువారికి సేవ చేస్తున్న తానా ఇక్కడ కూడా వచ్చి సేవలందించడం అభినందించదగ్గ విషయమని కూడా వక్తలు పేర్కొన్నారు. తెలుగు సంస్కృతీ, సంప్రదాయాలు, తిరుమల తిరుపతి వైభవాన్ని నలుదిశలకు వ్యాపింపజేస్తున్న ప్రముఖులు శోభారాజు, మేడసాని మోహన్, జ్యోతిర్మయి, విశ్వనాథ్ భమిడిపాటి, కామిశెట్టి శ్రీనివాసులు తదితరులను సత్కరించడం ఎంతో గొప్ప విషయమన్నారు.

తానా అధ్యక్షుడు సతీష్ వేమన మాట్లాడుతూ తానా చరిత్రలో తొలిసారిగా రాయలసీమ ప్రాంతం నుండి అధ్యక్షుడిగా ఎన్నికయ్యే అవకాశం తనకు లభించిందని, తనకు లభించిన పదవి ద్వారా ఈ ప్రాంతంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చొరవచూపితే, టీటీడి అధికారులు సహకరిస్తే తాళ్లపాకను దత్తత తీసుకుని అభివృద్ధి పరుస్తానని చెప్పారు. తానా ప్రతినిధులు లావు అంజయ్య చౌదరి, పొట్లూరి రవి, మందలపు రవి, బత్తిన రాకేష్-ప్రకాష్, సూరపనేని రాజా, తానా మహాసభల చైర్మన్ నరేన్ కొడాలి, కన్వీనర్ డా. మూల్పూరి వెంకటరావు, ప్రసాద్ గారపాటి, లక్ష్మి దేవినేని, శశికాంత్ వల్లిపల్లి, మల్లి వేమన, విద్యాధర్ గారపాటి, ఎన్ఆర్‌సి నాయుడు, విష్ణు దోనేపూడి, తెలుగు టైమ్స్ చెన్నూరి సుబ్బారావు, జర్నలిస్ట్ ముద్దుకృష్ణ, వెంకట్ తలచెరు, ముప్పా రాజశేఖర్ తదితరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.


ఉత్తర అమెరికా తెలుగు సంఘము






ఉత్తర అమెరికా


రైతు కోసం
TANA
TANA
రైతు రక్షణ కిట్
TANA







# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

22nd TANA CONFERENCE
Washington DC, July 4-6, 2019

# CURIE LEARNING

*learning with the leader ...*

## OUR MISSION

To nourish and encourage the creative and budding talents in young kids to provide a one-source platform where kids get the opportunity to participate in various Academic competitions in the areas of Math, Science and Language Arts. It is very important to nurture, develop and stimulate the intellectual potential in kids. Our goal is to strengthen the skills from a very young age to light the fire of passion and interest in academic competitive challenges.



## CURIE TANA COMPETITIONS 2019

**All regional finalists participate in Semi Finals @ Curie Learning HQ in Virginia USA on July 4th Morning. Final contests are in DC TANA Convention, Grand Finale during July 5-6' 2019**

## REGIONAL CONTESTS

**CURIE-TANA Math Bowl , CURIE-TANA Spell Master Challenge & CURIE-TANA Science Bowl are organized across USA and CANADA.**

**REGIONAL COMPETITIONS are Scheduled as below:**

| CITY | STATE | CONTEST DATE |
|---|---|---|
| Herndon | Virginia | 7th April |
| Philadephia | Pennsylvania | 14th April |
| Maryland | Maryland | 27th April |
| New Jersey | New Jersey | 28th April |
| Sunnyvale | California | 28th April |
| Charlotte | North Carolina | 4th May |
| Apex | North Carolina | 5th May |
| New York | New York | 5th May |
| Atlanta | Georgia | 5th May |
| Harrisburg | Pennsylvania | 11th May |
| Minneapolis | Minnesota | 18th May |
| Cleveland | Ohio | 1st June |

**Registration is First Come First.**

**Want to host these competitions in your state?**

**CONTACT :**
CURIE-TANA National Chair :
**Gowri Vemuri**
Cell : 571-594-3440

**Contact : curietana@gmail.com**

For latest Updates visit : **www.curielearning.com/tana/**
**To register go to : http://www.curielearning.com/tana/index.php**

# చార్లెట్ తానా-క్యూరీ 2019 పోటీలు

ఉత్తర అమెరికా తెలుగు సంఘం - తానా అప్పలచియన్ ప్రాంతీయ సమన్వయకర్త మల్లికార్జున వేమన, క్యూరీ ఛైర్ టాగోర్ మల్లినేని, కో ఛైర్ సంతోష్ పుల్లెల, శ్రీనివాస్ బెల్లం, చార్లొట్ట్ తానా సంఘం ప్రతినిధులు శ్రీనివాస్ చందు గొర్రెపాటి, పట్టాభి కంఠంనేని, నాగ పంచుమర్తి ఆధ్వర్యంలో నార్త్ కరోలినాలోని చార్లొట్ నగరంలో తానా క్యూరీ మాథ్స్, సైన్స్, స్పెల్లింగ్ బీ పోటీలను విజయవంతంగా నిర్వహించింది. ఈ పోటీల్లో చార్లొట్ నగరంలోని తెలుగు కమ్యూనిటీకి చెందిన రెండు వందల మంది పిల్లలు పాల్గొన్నారు. విజేతలకు ట్రోఫీలు మరియు సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది.








# CURIE TANA 2019 Competitions SoCal Region (Los Angeles,CA)

TANA Los Angeles team successfully completed CURIE TANA 2019 Competitions in SoCal Region ( Los Angeles, CA) on April 28, 2019 in Los Angeles, CA. TANA Los Angeles team congratulates all the winner & Runners and convey their special thanks for each and every one who participated in CURIE TANA Competition.

Event started with Math Bowl, Science and English spell master and completed on time as the instructions were provided by national CURIE TANA Team… Thank's for the great guidance from Gowri Vemuri garu for us to make this grand success.

TANA Los Angeles team extended the special thanks to Ram Yalamanchili for his great donation to conduct this event. Special thank Surendra Dara and Siva Nagamani Koduru for the extensive support to conduct these exams flawless.

Thank's to Vinod Bhurugupalli, Srikanth Moparthy for the great planning, execution, support as a dedicated TANA volunteer ...Thank you All.

Thank you to one and all for your great support





# LIST OF WINNERS & RUNNERS

## Group 1 - Grades 2-3

### SPELL MASTER

| | |
|---|---|
| 1st Prize | Vanshika Gottam |
| 2nd Prize | Duthisree Keerthipati |

### SCIENCE BOWL

| | |
|---|---|
| 1st Prize | Advaith Varanasi |
| 2nd Prize | Adhya Rodda |

### MATH BOWL

| | |
|---|---|
| 1st Prize | Pratheek Danam |
| 2nd Prize | Riya Dara |

## Group 2 - Grades 4-5

### SPELL MASTER

| | |
|---|---|
| 1st Prize | Pranavi Kandepu |
| 2nd Prize | Jahnavi Burugupalli |

### SCIENCE BOWL

| | |
|---|---|
| 1st Prize | Jahnavi Burugupalli |
| 2nd Prize | Pranavi Kandepu |

### MATH BOWL

| | |
|---|---|
| 1st Prize | Ankith Madduri |
| 2nd Prize | Pranavi Kandepu |

## Group 3 - Grades 6-7

### SPELL MASTER

| | |
|---|---|
| 1st Prize | Vaibhav Dara |
| 2nd Prize | Likish Velineni |

### SCIENCE BOWL

| | |
|---|---|
| 1st Prize | Vaibhav Dara |

### MATH BOWL

| | |
|---|---|
| 1st Prize | Vaibhav Dara |
| 2nd Prize | Likish Velineni |








22nd TANA CONFERENCE
Washington DC, July 4-6, 2019
A Musical Journey
with
Keeravani
& Team


22nd TANA CONFERENCE
Washington DC, July 4-6, 2019
Grand Opening Concert by
SS THAMAN
& GROUP


22nd TANA CONFERENCE
Washington DC, July 4-6, 2019
A Grand Evening
with the Beautiful
Pooja Hegde


22nd TANA CONFERENCE
Washington DC, July 4-6, 2019
Sunitha LIVE
with CAPRICIO Band




Little Musicians Academy in Association with Delhi Telugu Academy and TANA organized Sankranti Sambaralu and Ramachari Lalitha Sangeetotsawam in N.T.R. Auditorium, Potti Sriramulu Telugu University, Public Gardens, Hyderabad.

Andhra Pradesh Ex Chief Minister and Tamilnadu Ex Governor Sri K. Rosayya attended as chief guest. TANA President Sri Satish Vemana attended as Guest of Honor. Several prominent people from various fields attended as Guests. Sri Ramachari in his speech remembered the contribution made by TANA for the construction of LMA building and looking forward to work with TANA and conveyed best wishes for the TANA Washington DC conference. TANA Treasurer Ravi Potluri attended the event.

TANA President, Sri Satish Vemana appreciated the LMA, Sri Ramachary and team and Delhi Telugu Academy for the selfless service they are doing and gave inspirational speech about TANA and its charity and cultural activities in the recently concluded Chaitanya Sravanthi events which included free cataract eye surgery and cancer screening camps, scholarships, Sthri Sakthi Bhavan in Kappatralla, Epatikee Annamayya in Tallapaka, distribution of protection equipment kits for Farmers, writers workshops, 5K charity runs, Novel competitions and various activities in India. He assured that the TANA team along with its members and innumerable volunteers and donors will stretch above and beyond to serve the community.




ఢిల్లీ తెలుగు అకాడమి
లిటిల్ మ్యుజీషియన్స్ అకాడమి
బాల గాంధర్వం...


ఢిల్లీ తెలుగు అకాడమి
లిటిల్ మ్యుజీషియన్స్ అకాడమి
బాల గాంధర్వం...
తానా సంయుక్త నిర్వహణలో
సంక్రాంతి సంబరాలు
సలలిత రాగ సుధారస మధురం
రామాచారి లలిత సంగీతోత్సవం


ఢిల్లీ తెలుగు అకాడమి
లిటిల్ మ్యుజీషియన్స్ అకాడమి
బాల గాంధర్వం...

Telugu Association of North America

# 22nd TANA CONFERENCE

July 4-6, 2019

Walter E. Washington Convention Center, Washington DC.



**SATISH VEMANA**
**PRESIDENT**



# TANA Women's Forum-2019



- Physical and emotional well-being of Women
- Women in Politics | Emotional intelligence
- Cardiovascular Diseases and Preventions
- Arts, Yoga, language and literature – its influence on children while growing up
- Field of Law / Legal Counseling / Family Disputes
- Women entrepreneurship
- Women in Strategic Leadership Roles within an Organization

## Meet & Greet your favourite Celebrities
## Get ready for Raffles - Win Exiting Prizes

Srilekha Palle - Chair : 703-839-3976 Srilakshmi Chaparala - Co-Chair : 443-739-8731

**COMMITTEE MEMBERS :**

| | | | | | |
|---|---|---|---|---|---|
| Anuradha Oruganti | : 410-693-2072 | Avanthika Nakshathram | : 571-244-8368 | Swathi Reddy | : 716-400-1726 |
| Sujatha Srinivas | : 410-627-1041 | Gowri Vemuri | : 571-594-3440 | Usha Kota | : 571-432-6889 |
| Smitha Bodepudi | : 978-290-1073 | Udaya Mugada | : 805-822-4825 | Madhuri Padakanti | : 703-655-5751 |

For Registrations and more details : tanawomenforum2019@gmail.com

Please visit : www.tana2019.org

Telugu Association of North America

# 22nd TANA CONFERENCE

July 4-6, 2019

Walter E. Washington Convention Center, Washington DC.

*Are you ready for the best weekend of your Summer ?*

# YOUTH TANA

## Panel Discussion with Top Movie Celebrities



**Dance Workshop with Dr. Srimix**



**Suits and Sarees Youth Banquet**



**Open Mic Night**

**FEATURING : DR. SRIMIX | DJ MARGIN | G-TAMS | DJ NANDU**

**Celebrity Cruise Tickets are selling out fast!! Reserve yours before they are sold out**

CONTACT :

Ravi Adusumilli : 630-915-5512

Pranati Devineni : 703-899-5458

Sritha Koneru : 703-597-3331

Sankeerth Manne : 443-345-4567

Sudeepti Surapaneni : 703-474-2333

Swi Raparla : 703-732-0463

For Registrations and further enquiries contact : www.tana2019.org or tanayouth2019@gmail.com




# కప్పట్రాళ్ళలో 'తానా' స్త్రీ శక్తి భవన్

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) తెలుగు రాష్ట్రాల్లో నిర్వహించిన సేవా కార్యక్రమాల్లో బాగంగా ఆంధ్ర ప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా కప్పట్రాళ్లలో 60 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన స్త్రీ శక్తి భవనాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.ఇ. కృష్ణ మూర్తి, తానా అధ్యక్షుడు సతీష్ వేమన జనవరిలో నిర్వహించిన తానా చైతన్య స్రవంతి కార్యక్రమాల్లో ఘనంగా ప్రారంభించారు.






కర్నూలు ఎంపీ బుట్ట రేణుక, రాజ్యసభ సభ్యులు టీజి వెంకటేష్, జిల్లా కలెక్టర్ సత్యనారాయణ, ఐఎఎస్, ఆకె రవికృష్ణ, ఐపిఎస్ అధికారులతోపాటు తానా నాయకులు రవి పొట్లూరి, నరేన్ కొడాలి, రాకేష్ బత్తినేని, ప్రసాద్ గారపాటి, ప్రకాశ్ బత్తినేని, లక్ష్మీ దేవినేనితో పాటు ప్రముఖ గాయని సునీత, ఎన్ఆర్ సి నాయుడు, ముప్పా రాజశేఖర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సతీష్ వేమన మాట్లాడుతూ, స్త్రీశక్తి భవనాన్ని పొదుపు మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐపిఎస్ అధికారి ఆకె రవికృష్ణ మాట్లాడుతూ, కప్పట్రాళ్ల గ్రామం నుంచి ఎంతో నేర్చుకున్నానని, మహిళలు ఆర్థిక శక్తిగా రాణించాలన్నారు.

### ఫ్యాక్షన్‌తో చితికిపోయిన మహిళలకోసం 60 లక్షలతో తానా స్త్రీ శక్తి భవననిర్మాణం

ఓవైపు ఐపీఎస్ అధికారి, మరోవైపు ఎన్నారై ప్రత్యేక శ్రద్ధతో ఫ్యాక్షన్ నిలయానికి చిరునామాగా ఉన్న కప్పట్రాళ్ళ గ్రామం నేడు అభివృద్ధికి చిరునామాగా మారింది. గతంలో కర్నూలు జిల్లా ఎస్పిగా పనిచేసిన ఆకె రవికృష్ణ 2014లో కప్పట్రాళ్లను దత్తత తీసుకుని అభివృద్ధి గ్రామంగా మార్చారు. ఆయనకు కర్నూలు జిల్లాకు చెందిన ఎన్నారై, ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) కోశాధికారి రవి పొట్లూరి తోడయ్యారు. ఇద్దరూ కలిసి కప్పట్రాళ్ల అభివృద్ధికి పాటుపడ్డారు. విద్యార్థుల చదువుకోసం స్కాలర్‌షిప్, వికలాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ వంటి కార్యక్రమాలను చేపట్టారు. కమ్యూనిటీ సేవలో ఎప్పుడూ ముందుండే తానా కూడా గ్రామాభివృద్ధికి ముందుకు వచ్చింది. ఇక్కడి మహిళలు కోరినట్లుగానే దాదాపు 60 లక్షల రూపాయలతో స్త్రీశక్తి భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టి పూర్తిచేసింది.

### ఫ్యాక్షన్ కష్టాల నుంచి... అభివృద్ధిలోకి

దేవరకొండ మండలంలో ఉన్న కప్పట్రాళ్ల గ్రామ చరిత్రను పరిశీలిస్తే శ్రీకృష్ణదేవరాయల కాలంలో ఈ ఊరికి సంబంధించిన భూమిశిస్తు వసూళ్లు, ఇతర ఆదాయ వసూళ్ల కోసం పాళెగాళ్లు ఉండేవాళ్లు. కొంత



కాలం తరువాత ఈ పాలెగాళ్లలో రెండు వర్గాలు ఏర్పడ్డాయి. అప్పటి నుంచి దశాబ్దాలపాటు రెండు వర్గాల మధ్య దాడులు, ప్రతీకారదాడులు జరుగుతుండేవి. ఫ్యాక్షన్‌కు పర్యాయపదంగా పేరుగాంచిన కప్పట్రాళ్ల గ్రామంలో ఆధిపత్యపోరు వందల కుటుంబాలు చిన్నాభిన్నమైపోవడానికి కారణమైంది. 5 వేలమంది జనాభాతో ఉన్న ఈ గ్రామంలో ఫ్యాక్షన్ తగాదాల వల్ల మగవాళ్లు పారిపోవడమో, ప్రాణాలు కోల్పోవడమో జరిగింది. కొంతమంది జైలుకే పరిమితమైపోయారు. ఈ నేపథ్యంలో అక్కడి మహిళలను, పిల్లలను ఆదుకునేందుకు ఆ జిల్లాకు ఎస్పీగా వచ్చిన ఆకె రవికృష్ణ ముందుకు వచ్చారు. గ్రామ కష్టాలను తెలుసుకుని అక్కడి మహిళలకు ఉపాధి లభించేలా చూడటంతోపాటు, విద్యార్థులు చదువుకునేలా చూడటమే కాక, ఆ గ్రామానికి కావాల్సిన రహదారి సౌకర్యాన్ని ఏర్పాటు చేసేందుకు నడుం బిగించారు. ప్రభుత్వ సహకారం తీసుకుని రహదారులను నిర్మించారు. రెండు గదుల్లో ఉన్న పాఠశాలలో మరిన్ని గదులను నిర్మించి ఎంతోమందికి చదువులు చెప్పించేలా పాఠశాలను తీర్చిదిద్దారు. మహిళలకు స్వయం ఉపాధి కోసం కుటీర పరిశ్రమల శాఖ, ఎన్ఐఆర్‌డీతో గ్రామాన్ని అనుబంధం చేసి వారికి శిక్షణ ఇప్పించారు. సిమెంట్ ఫ్యాక్టరీల సాయంతో గ్రామంలో సిసిరోడ్లను వేయించారు. తాగునీటికి ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేయించారు.

మరోవైపు రవి పొట్లూరి కూడా తన సొంత డబ్బులతో గ్రామాభివృద్ధికి కృషిచేశారు. పాఠశాలలో డిజిటల్ తరగతి గది ఏర్పాటుకోసం విరాళం ఇచ్చారు. దాంతోపాటు స్కూల్‌లో లైబ్రరీని 60 వేల రూపాయలతో ఏర్పాటు చేయించారు. క్రీడాసామాగ్రి కోసం 30 వేల రూపాయలను, పిల్లలకు స్కూల్ బ్యాగ్‌లను ఉచితంగా అందజేయడంతోపాటు, ప్రతిఏటా స్కాలర్‌షిప్‌లను ఇస్తూ చదువులో వారిని ప్రోత్సహిస్తున్నారు. ఇందుకోసం ఆయన దాదాపుగా లక్ష రూపాయలను ఖర్చు చేస్తున్నారు. ఆకె రవికృష్ణ, మిత్రుడు ముప్పా రాజశేఖర్‌తో కలిసి గ్రామంలో అభివృద్ధికి రవి పొట్లూరి శ్రమిస్తున్నారు.







తానా స్త్రీ శక్తి భవనం







కప్పట్రాళ్లలో సంక్రాంతి సంబరాలు



డిజిటల్ క్లాస్‌రూం

TELUGU ASSOCIATION OF NORTH AMERICA, INC.
TANA
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org



విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్‌బుక్స్ పంపిణీ

# కప్పట్రాళ్లలో 'తానా'



ఉత్తమ విద్యార్థులకు స్కాలర్‌షిప్స్



విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్



దివ్యాంగులకు త్రిచక్ర వాహనాల పంపిణీ



రైతు పిచికారీ రక్షణ కిట్స్





ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు





లైబ్రరీ





విద్యార్థులకు ప్రోత్సాహకాలు



మహిళలకు ఉచిత నైపుణ్య శిక్షణ



### గ్రామాభివృద్ధికి ముందుకొచ్చిన తానా

ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాయకులు గ్రామాన్ని అభివృద్ధిపరిచేందుకు తమ వంతుగా ముందుకు వచ్చారు. 2016లో తానా చైతన్యస్రవంతి కార్యక్రమాల్లో భాగంగా గ్రామాన్ని రవి పొట్లూరి వినతి మేరకు తానా నాయకులు సందర్శించారు. జంపాల చౌదరి, సతీష్ వేమన, ఎపి ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జయరామ్ కోమటితోపాటు రవి పొట్లూరి, లావు అంజయ్య చౌదరి గ్రామస్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రవి పొట్లూరి ఇచ్చిన విరాళంతో జయరామ్ కోమటి ఎపి జన్మభూమి కార్యక్రమంలో భాగంగా డిజిటల్ తరగతిగదిని ఏర్పాటు చేయించారు. దీంతోపాటు అంగన్‌వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పినప్పటికీ అక్కడి మహిళలు తమకు ఆశ్రయం ఇచ్చేందుకు భవనాన్ని నిర్మించి ఇస్తే బావుంటుందని చెప్పడంతో తానా నాయకులు సరేనన్నారు. దాంతో తొలుత భవన నిర్మాణానికి 10 లక్షలు అవుతుందని అంచనా వేశారు. దీనికి తానా తమ తరపున భవన నిర్మాణం కోసం 6 లక్షలు ఇస్తామని ప్రకటించింది. రవి పొట్లూరి 4 లక్షలు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ భవన నిర్మాణానికి కావాల్సిన స్థలాన్ని ఆకె రవికృష్ణ ఉచితంగా ఇచ్చారు. దీంతో తానా ఇక్కడ స్త్రీశక్తి భవనం పేరుతో నిర్మాణాన్ని ప్రారంభించింది. ముందు అనుకున్నట్లుగా 10 లక్షలు కాకుండా ఈ భవన నిర్మాణానికి 60 లక్షల రూపాయలు వ్యయమైంది. దాంతో తానా కోశాధికారి రవి పొట్లూరి, మిత్రుడు ముప్పా రాజశేఖర్ చెరో 10 లక్షల రూపాయలను ఇచ్చారు. కృష్ణపట్నం పోర్ట్ ట్రస్ట్ 5 లక్షల రూపాయలను, అమెరికాలో ఉన్న జగదీశ్ ప్రభల, ఉప్పుటూరి రామ్ చౌదరి, సతీష్ తుమ్మల తలా 1000 డాలర్లను విరాళంగా ఇచ్చారు. అందరి సహకారంతో, తానా చేయూతతో నిర్మించిన స్త్రీ శక్తి భవనం నేడు ఆ గ్రామంలోని మహిళలకు రక్షణ భవనంగా నిలిచింది.



Telugu Association of North America

# 22nd TANA CONFERENCE

**July 4-6, 2019**

**Walter E. Washington Convention Center, Washington DC.**



**SATISH VEMANA**
PRESIDENT

# Spiritual Program Guide



## JULY 5th & 6th



**Sadhguruji**
**Isha Yoga Camp**
**Continuous workshop**

## JULY 5th



**Rudraksha - The Divine Power**
**by Dr. Panduranga Rao garu**
**1PM – 2PM**

## JULY 5th



**Sri Viswamji Maharaj**
**Discourse**
**2PM – 3PM**

## JULY 5th




**Lecture on Vastu Sastra by**
**Shri Naga Malleswara Rao garu**
**3PM – 4PM**

## JULY 5th



**Chakrasiddh**
**Cure for Incurables**
**4:30PM – 5:30PM**

## JULY 6th



**Srinivasa Kalyanam**
(Smt. Laxmi Devineni garu leading this event and coordinated by local team in Religious Committee)
**7AM – 9AM**

## JULY 6th



**Swami Paripoornananda Swamiji**
**Discourse**
**10AM – 12 Noon**

## JULY 6th



**Astrology Talk**
**Mata Rajya Laxmi Lecture &**
**Yerpedu Swamiji Discourse**
**1PM – 5PM**

**FOR MORE DETAILS CONTACT :**

TANA
Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org

# 22వ ఉత్తర అమెరికా తెలుగు సంఘము
# తానా మహాసభలు

## జులై 4-6, 2019

వాల్టర్ ఇ వాషింగ్టన్ కన్వెన్షన్ సెంటర్, 801 మౌంట్ వెర్నన్ ప్లేస్ , వాషింగ్టన్, డిసి 20001.

22nd TANA CONFERENCE
Washington DC, July 4-6, 2019



SATISH VEMANA
President

# తెలుగు సాహిత్య కార్యక్రమాలు
## తానా వనంలో తెలుగుదనం

అవధాన సమ్మోహనం - నాటి సాహిత్యం నేటి సమాజం
సాహిత్యంలో మహిళా నాయికలు - కవితా ఓ కవితా
వెండితెర వెలుగులు - పల్లె పదం జానపదం - కథాగమనం నవలా వికాసం


నందినీ సిద్ధారెడ్డి


మేడసాని మోహన్


జొన్నవిత్తుల


యార్లగడ్డ లక్ష్మీప్రసాద్


పాలపర్తి శ్యామలానంద ప్రసాద్


విజయేంద్ర ప్రసాద్


వందేమాతరం శ్రీనివాస్


డా॥ వడ్డేపల్లి కృష్ణ


వాసిరెడ్డి నవీన్


సూర్యదేవర రామ్మోహన్ రావు


వాణి కుమారి తుమ్మలపల్లి


డా. కె.యన్. మల్లీశ్వరి


పెంచల్‌దాస్



ఆర్.బి. నాయుడు

**ఇతర వివరాలకు సంప్రదించండి :**

చైర్ - భూపతి దోనిపర్తి : 303-638-9893 కో-చైర్ - వేణు నక్షత్రం : 703-861-8368

సభ్యులు : లెనిన్ బాబు వేముల : 301-704-0167, రమేష్ రావెళ్ళ : 703-338-2194

సుబ్రహ్మణ్యం మాచిరాజు : 703-203-9025, చంద్ర చెళ్ళపిళ్ళ : 732-309-3856, లక్ష్మి గోపరాజు : 240-565-4451



# నేనొక చిరుకొమ్మను


కె. శివారెడ్డి

**'సరస్వతీ సమ్మాన్' అందుకోబోతున్న శ్రీ కె. శివారెడ్డిగారికి తానా అభినందనలు...**

నేనొక చిరుకొమ్మకు వేళ్లాడుతున్నా
చిటికెన వేలు చిరుకొమ్మకు వేళ్లాడుతున్నా –
యిదెన్ని ప్రపంచాల్ని
వాగ్దానం చేయగలదు అందించగలదు.
ఎన్నెన్ని సౌందర్య సౌరశక్తి
ప్రపంచాల్ని అందివ్వగలదు.
ఎన్ని మహాద్భుతలోకాల్లోకి నడిపించగలదు
నడిపించి నన్ను కృతార్థుణ్ణి చేయగలదు
దీనికేమన్నా మంత్రాలు, మాయలు తెలుసా
అమాయకపు ఆనందాలు, ఆశ్చర్యాలు
విప్పారిన నేత్రాలతో, వెలుగుతున్న కళ్లతో
కాంచన ద్వీపాల్ని చూయించగలదా –
స్వప్నలోక సౌధాల్లోకి నన్నమాంతం చేర్చగలదా

నేనొక చిరునమ్మకంతో
చిరుకొమ్మ చిగురుటాకుని
ముకురంగా ముందు పెట్టుకున్నా
ఇది సమస్త సౌందర్య లోకాలకు వారధి
ఇది వర్తమానం వేళ్లాడుతున్న
చిరుకొమ్మ చిగురుటాకు చిటికెన వేలు–
సమ్మోహనమయిన చిటికెన వేలుకు
వేళ్లాడుతున్నా

ఇది నన్నూ నా తరాన్ని
ఊహల ఉయ్యాల తొట్టిలో దాచుతుంది
నిర్భయంగా ఆవలితీరం చేరుస్తుంది.
ఏముంటుందక్కడ
అందం, ఆనందం, అవిరళ సంతోషం




# నేను... తను... అతను

కొట్టం రామకృష్ణారెడ్డి

గుమ్మంలోంచి అడుగు బయట పెట్టబోతూ చూశాను. అల్లంత దూరం నుంచి చెయ్యి ఊపుతూ ఉత్సాహంగా వస్తున్న అతన్ని చూసి ప్రతిస్పందనగా తనూ చెయ్యి ఊపింది నా భార్య. తన కళ్లల్లోని మెరుపు నా కళ్లని దాటి పోలేదు.





**కథాప్రపంచంలోకి దూసుకొచ్చిన కొత్తతరం కథకుల్లో కొట్టం రామకృష్ణారెడ్డి ఒకరు. దాదాపు ఇరవై కథలు రాశారు. మానవ సంబం ధాలు, వాటి చుట్టూ అల్లుకున్న భావోద్వేగాలు ఇష్టమైన ఇతివృత్తాలు. నివాసం హైదరాబాదు.**

అడుగు ముందుకు పడలేదు. లోపలే ఉండి పోయాను. వరండాలోని తన పక్కన మరో కుర్చీలో కూచున్నాడు అతను. అతని వెన్నంటే వచ్చిన డాల్మేషన్ పక్కనే కూచుంది.

తలుపు పక్కనే ఉన్న కిటికీలోంచి వాళ్లిద్దరినీ తరచి చూశాను. చాలా రిలాక్స్‌డ్‌గా కూర్చునున్నారిద్దరూ. తన పట్ల అతను చూపిస్తున్న ఆ పేక్ష నాకు కళ్లకు కట్టినట్లు అనిపించింది. తన పట్ల అతను చూపే ఆరాధన నాకు ఈర్ష్య కలిగించింది.

ఆరడుగులకు రెండంగుళాలు తక్కువే ఉన్నా మంచి ఫిజిక్ మెయింటెయిన్ చేస్తుండడం వలన ఇంకాస్త పొడుగ్గా కనిపిస్తాడు అతను. రిటైర్మెంటుకి నాలుగేళ్ల దూరంలో ఉన్నా అలా అసలు అనిపించడు.

మిలట్రీలో మంచి హోదాలో ఉన్నప్పుడే భార్య అనారోగ్యం అతన్ని వాలంటరీ తీసుకునేలా చేసింది. తరువాత యు.ఎస్. కాన్సులేట్‌లో చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్‌గా జాయినయి అప్పుడే దాదాపుగా పదేళ్లు దాటింది. భార్య శాశ్వతంగా దూరమయ్యి మూడేళ్లు. తోడు దూరమై ఏర్పరచిన ఖాళీని దు:ఖంతో పూరించి ఎండుటాకులా మారే క్రమంలో నా స్నేహం, నా భార్య చూపిన వాత్సల్యం క్రమంగా ఊపిరులూది పచ్చని ఆరిటాకులా మారేట్లు చేసిందని చెప్పడానికి ఏ మాత్రం సంకోచించడు అతను.

పిల్లలు రెక్కలొచ్చి వెళ్లిపోయాకగానీ ఈ గేటెడ్ కమ్యూనిటీ ప్రాముఖ్యత మరింతగా తెలిసొచ్చిందని చెప్పడంలో అతనుగానీ, మేముగానీ ఏమాత్రం సందేహించం.

రెండు మూడేళ్ల అంతరం ఉన్నా... నాలుగయిదిళ్ల అవతలున్నా మా మధ్య స్నేహం మరింతగా బలపడడానికి కారణం మా వేవ్ లెంగ్త్ కలవడమేనన్నది నా నమ్మకం.

కానీ, నా నమ్మకం నమ్మకం కాదనీ, అది కేవలం అపోహనని నాకు తెలియడం మొదలైంది ఈ ఆర్నెళ్ల కాలంలోనే.

మందు ఇద్దరికీ అలవాటే, రెగ్యులరే. కానీ... అతను తాగేటప్పుడూ... తాగాక కూడా కంట్రోల్‌గా ఉండే వాడు. మిలటరీ క్రమశిక్షణ ఇందులో కూడానా అని గేలి చేసేవాణ్ని. అలవాట్లలో ఇద్దరం ఒకటే అయినా అవలంబించడంలో విరుద్ధం.

అతనిది మిలటరీ క్రమశిక్షణ అయితే, నాది రియల్ ఎస్టేట్! క్రమం తప్పడం, అబద్ధాలూ, ఆశ పెట్టడాలూ... గోరంతలు కొండంతలు... ప్రొఫెషన్లకి తగ్గట్టుగా శరీరాలూ. ఇక తన విషయానికి వస్తే.. తను నాకన్నా ఇంచుమించు పదేళ్లు చిన్నది. అటు లావు కాదు... ఇటు సన్నమూ కాదు. తెలుపూ కాదు నలుపూ కాదు... సమపాళ్లలో ఉంటుంది. ఒద్దికగా ఉంటుంది. పొందికగా ఉంటుంది. చక్కగా చీర కట్టుకుంటుంది. ఇంత పొడవు జడ వేసుకుంటుంది. నోరు తెరిచి ఇది కావాలీ అని అడిగి ఎరుగదు. స్వతహాగా నాది కొంచం కమాండింగ్ నేచర్ కావడంమూలాన తను ఎప్పుడూ తగ్గే ఉంటుంది. అణుకువగానే ఉంటుంది. గీసిన గీత దాటి ఎరుగదు.

కానీ... ఈ ఆర్నెళ్ల కాలంలో తనని పరిశీలించడానికి కాస్త వీలు చిక్కింది. కాస్తేం ఖర్మ మొత్తం వీలు చిక్కింది. తను మారింది. ముందులా అసలు లేదు. కొత్తగా ఉంది. తన ప్రవర్తన వింతగానూ ఉంది.

అతని సాన్నిధ్యం తనకు సంతోషం కలగజేస్తుందని తన కళ్లను చూసి చెప్పవచ్చు.

వాళ్లిద్దర్నీ గమనిస్తూనే ఉన్నాను. నా ఉనికిని పసిగట్టిందో ఏమో, డాల్మేషన్ కిటికీకి ఆవలి వైపున్న నన్ను చూసింది. నేను చప్పున తప్పుకున్నాను. దాని గొంతులోంచి సన్నని మూలుగు వినిపించింది

సూర్యుడు అటు వెళ్లగానే చీకట్లు చుట్టుముట్టాయి. అప్పటివరకూ కిటికీ వద్ద నిలుచున్న నేను చురుగ్గా కదిలి, వంటింట్లోని సన్నని తలుపు సందులోంచి బయటపడి వారిద్దరూ కూర్చున్న వరండాకి ఆనుకుని ఉన్న గుబురు గన్నేరుని చాటుగా చేసుకుని చూసి విస్తుపోయాను. నా కళ్లని నమ్మలేకున్నాను. నన్ను నేను సంబాళించుకోడానికి చాలా కష్టపడాల్సి వచ్చింది.

అక్కడ తను... అతని ఎదురుగా కూచుని ఫక్కున నవ్వుతూ ఉంది. పగలబడి నవ్వుతూ ఉంది. గుండె ల్లోంచి వచ్చిన నవ్వది. కళ్లలో నీళ్లు చిప్పిల్లేంతగా నవ్వుతూనే ఉంది. నాకు ఆశ్చర్యమేసింది. తను ఇలా నవ్వగా చూడటం నాకిదే మొదటిసారి. ఇన్నేళ్ల మా వైవాహిక జీవితంలో తను ఇంతలా నవ్వడం నేనెప్పుడూ చూడలేదు. తను ఇంత స్వేచ్ఛగా... మనస్ఫూర్తిగా... ఇంకా చెప్పాలంటే గుండెనిండా సంతోషంతో నవ్వడం ఈమధ్య కాలంలో నేనెవర్నీ చూడలేదు. అబ్బురపడి పోయాను. అంతకంటే అబ్బురంగా చూస్తున్నాడు అతను, తనని.

"మీరింత, అద్భుతంగా నవ్వగలరని నాకీరోజే తెల్సింది" అన్నాడతను.

వెంటనే సిగ్గుపడిపోయింది తను, అతని మాటలకి. నవ్వడం తాత్కాలికంగా ఆపేసినా తన కళ్లు ఇంకా నవ్వుతూనే ఉన్నాయి.

తన కళ్లు నవ్వడం చూడటం నాకిదే మొదటిసారి. నవ్వే కళ్లు ఇంతందంగా ఉంటాయని కూడా నాకిప్పుడే తెలిసింది. ఇన్ని మొదటి అనుభవాలు నేనెలా వదిలేసు కున్నానో అర్థం కాలేదు. తన కళ్లల్లో ఒలికే ఆనందాన్ని పారవశ్యంగా అనుభవిస్తూనే మెల్లిగా, "మీకిష్టమైన లతా మంగేష్కర్ పాట పాడండి," రిక్వెస్ట్ చేశాడు.


"నో... నో... నో" మళ్లీ సిగ్గుపడిపోయింది తను. నేను చెవులు రిక్కించి వింటున్నాను.

"ఇవ్వాళ మీరు పాడాల్సిందే... నేను వినాల్సిందే. అప్పటి వరకూ కదిలేది లేదు," కుర్చీలో బాసింపట్లు చేసుకుని భీష్మించుకున్నాడు.

తను ఇబ్బందిగా కదిలి ఇంట్లోకి చూసింది. చూసి, "కాఫీ తాగుతారా," అడిగింది.

"మీరు మాట మార్చకండి," అల్లరి ధ్వనించింది అతని గొంతులో.

"ఒక్క నిమిషం ఉండండి." లేచి ఇంట్లోకి అడుగు పెట్టి హాల్లోని లైటు వేసింది. వేసి, నేను పడుకునే మంచం వైపు నిర్లిప్తంగా చూసి... మంచినీళ్ల బాటిల్ తీసుకుని వరండాలోకి వచ్చింది. అతనికెదురుగా కూచుని ఒక గుక్క నీళ్లు తాగి మామూలుగా మారి పోయి, "ఏపాట పాడాలి!" అడిగింది.



"ఏదైనా సరే.. మీ ఇష్టం" అన్నాడు.

తను గొంతు సవరించుకుంది.

"రిం ఝిం గిరె సావన్
సులగ్ సులగ్ జాయె మన్
భీగే ఆజ్ ఇస్ మౌసం మే
లగి కైసే యే అగన్..."

నిశ్చేష్టుడినైపోయాను తన పాటకి. ఆశ్చర్యం, కోపం, బాధ... ఎలా రియాక్ట్ కావాలో అర్థం కావట్లేదు. సంభ్రమాశ్చర్యాలంటే ఇవేనేమో!

ఇప్పటివరకూ తగిలిన అన్నింటిలోకల్లా అతి పెద్ద షాక్. తను ఇంత అద్భుతంగా పాడగలదని నాకు తెలీదు. తనదింత మెలోడియస్ వాయిస్ అని అసలు తెలీదు. స్వేచ్ఛగా, గొంతెత్తి తన్మయత్వంతో తను పాడుతూ ఉంటే...

పాటలంటే ఏ మాత్రం తెలీని నేనే ఇంత ముగ్ధుడి నవుతూ ఉంటే... ఆ జ్ఞానం ఉన్నవాళ్లు తలలు ఊపకుండా ఉండలేరు.

ఇదంతా ఒకెత్తైతే... నన్ను అతలాకుతలం చేసింది ఇంకోటి. తనకి హిందీ వచ్చన్న సంగతి మా పెళ్లయి నప్పటి నుంచీ అసలు ఏమాత్రం తెలీదు. తను మాట్లాడగా వినలేదా, లేక నేను పట్టించుకోలేదా? భూమి గిర్రున తిరిగినట్టనిపించింది. అడుగులు తడబడ్డాయి.

నా అలికిడికి డాల్మేషన్ గన్నేరు పొద వైపుగా దృష్టి సారించింది. దాని చెవులు నిక్కపొడుచుకున్నాయి. నిశ్శబ్దంగా కదలక మెదలక నిల్చుండిపోయాను.

అతను తన కళ్లల్లోని ఆనందాన్ని ఆస్వాదిస్తూ పరవశుడైపోయాడు. తను పాడడం అయిపోయాక కూడా అందులోని మాధుర్యాన్ని అనుభవిస్తూనే ఉండి పోయాడు.

ముందుగా తేరుకున్నది తనే. అతన్ని డిస్టర్బ్ చెయ్యడం ఇష్టం లేక చూస్తూ ఉండిపోయింది.

కొద్ది సేపటి తరువాత తేరుకుని, "ఇంకో పాట... ప్లీజ్" అభ్యర్థించాడు.

"సమస్యే లేదు. ఇంకో రోజు" తేల్చేసింది తను.

"ఇంకొక్కటే..." మారాం చేశాడు.



"కాఫీ తాగుదామా?"

"అది ఇంకోసారి... ఇప్పుడు ఒక పాట అంతే" అధికారంతో ఆదేశించాడో? అభ్యర్థించాడో అర్థం కాలేదు.

మళ్లీ ఒక గుక్క మంచినీళ్లు తాగి అందుకుంది తను.

"సిగ్గూ పూబంతి ఇసిరే సీతామాలచ్చీ...
మొగ్గా సింగారం ఇరిసే సుదతీ మీనాచ్చీ..."

నాకు నోటమాట పడిపోవడం ఇదీ రెండోసారి. ఇంత కళ దాగుందా తనలో?

నేను తనని గుర్తించలేకపోయాననే దుగ్ధ మొదల య్యింది. కానీ... తనలోని కళాభినివేశాన్ని గుర్తించి వెలికి తీసిన అతన్ని అభినందించకుండా ఉండలేక పోతున్నాను.

ఎందుకు... ఎందుకిలా తను మరుగున పడిపో యింది. నేను పడేశానా? అనే భావన నన్ను చుట్టుముట్టి సిగ్గుపడేట్టు చేసింది.

ఎందుకు నా దగ్గర దాచింది తను. దాచిందా లేక తొక్కేయబడిందా? ఇదమిత్థంగా తేల్చుకోకుండా ఉ ండిపోయాను.

గన్నేరు పొద మీదే దృష్టి నిలిపిన డాల్మేషన్ చీకట్లో ఉన్న నన్ను పసిగట్టినట్టు, చిన్నగా విచిత్రంగా మూలిగింది. ఒక్కసారి లేచి నిల్చొని పొద వైపు గుర్రుగా చూస్తూ గట్టిగా అరవసాగింది.



ఠక్కున అక్కడినుండి జారుకున్నాను. డాల్మేషన్ అరుస్తూనే ఉంది. అతను దాన్ని కంట్రోల్ చెయ్యడానికి ప్రయత్నిస్తున్నాడు.

వారి ఏకాంతం నా వల్ల చెడిపోయిందనే అనుకున్నాను. దానికి బాధపడాలో సంతోషించాలో తేల్చుకోలేకపోతున్నాను.

కిటికీలోంచి చూశాను. వరండాలోని వాళ్లిద్దరూ లేచారు. అతి భారంగా వీడ్కోలు తీసుకున్నట్టనిపించింది. డాల్మేషన్ని తీసుకుని అతనెళ్లిపోయాడు.

తను లోపలికి వచ్చి తలుపేసుకుంది. నేనున్న ప్రదేశం వైపు అభావంగా చూసి వెళ్లి ఫ్రిజ్ లోంచి జ్యూస్ తీసి గ్లాసులో పోసుకుని వచ్చి సోఫాలో కూర్చుంది. మళ్లీ ఏదో గుర్తొచ్చినట్లు వెళ్లి పుస్తకాల షెల్ఫ్లోంచి ఓ లావుపాటి పుస్తకం తెచ్చుకుని సోఫాలో చేరగిలబడి కూచుని, కాళ్లు టీపాయ్ మీద పెట్టుకుని పుస్తకంలోకి తల దూర్చేసింది.

నేను తననే చూస్తూ ఉండిపోయాను. ఎందుకో తను ఈరోజు... రోజూకంటే అందంగా కనిపించింది. కనుబొమల మధ్య దేదీప్యంగా వెలుగుతున్న కుంకుమ బొట్టు నన్ను అలజడికి గురిచేసింది. ఆందోళన కలిగించింది.

మెల్లిగా తను పుస్తకంలోంచి తలెత్తింది. నా మంచం వైపు చూసింది దీర్ఘంగా. తన దృష్టి మంచం మీద లేదనే సంగతి నాకర్థమవుతోంది. ఏవో ఆలోచనల్లో కూరుకుపోయినట్టుంది.

ఈ రోజెందుకో తన దృష్టి నా మీద లేదనిపిస్తోంది. నిజంగా లేదా? లేక నటిస్తోందా? ఆలోచనల్లోంచి తేరుకుని మళ్లీ పుస్తకంలోకి తల దూర్చేసి అందులో లీనమైపోయింది.

ఈ మధ్యన నేను తనలో గమనించిన మరో మార్పు... ఈ పుస్తకాలు. ఎంతసేపు ఆ పుస్తకాలు ముందేసుకుని కూర్చుంటుంది. ఇంతకు ముందు ఈ అలవాటు లేదు తనకు. ఈ మధ్యే... ఈ ఆర్నెల్లనుంచే ఈ మార్పు. ఇవేం పుస్తకాలో నాకర్థం కావటంలేదు.

అవి నా కంటే ముఖ్యమైనవా? ఏవేవో పుస్తకాలు. ఇంగ్లీషు, తెలుగు... ఎక్కడెక్కడి నుంచో తీసుకొస్తుంది. ఈమధ్య అతను కూడా కొన్ని తీసుకువచ్చి ఇచ్చినట్లు గుర్తు.

షెల్ఫ్ అన్నీ పూర్తిగా పుస్తకాలతో నింపేసింది. అసలిన్ని పుస్తకాలు మనుషులు చదవగలరా అనే సందేహం మొదలైంది. అసలేముంటుంది ఈ పుస్తకాల్లో. నాకైతే పరమ బోర్. న్యూస్ పేపర్ చదవడమే బద్ధకం నాకు.

రెండు నెలల క్రితం ఆ సందేహం కూడా తీరిపోయింది. బాత్రూం పైనున్న లోరూఫ్లోంచి ఒక పెద్ద అట్టపెట్టె దింపింది, అతని సహాయంతో. దాన్ని ముందేసుకుని ఇద్దరూ కూర్చుని ఒకో పుస్తకం తియ్యడం, తిరిగెయ్యడం, దాని గురించి తన్మయత్వంగా మాట్లాడుకోవడం. నాకు విచిత్రం అనిపించింది. అప్పుడు రూఢి అయ్యింది. తనకు పెళ్లికి ముందు నుంచే ఈ అభిరుచి ఉండేదని.

మరి ఎందుకు కొనసాగించలేదు? నేనేం వద్దనలేదే? కట్టడి చెయ్యలేదే? కనీసం నాకు తెలపలేదేం?

అవును నేను మొండిఘటాన్నే! నా నోటి నుంచి మాట వెలువడిందంటే అది జరిగి తీరాల్సిందే. అందరూ పాటించాల్సిందే! పిల్లలైనా పెళ్లాం అయినా ఒకటే. లేకపోతే పాతరేసేవాడ్ని.

నేనిష్టపడనని తెలిసీ నా దగ్గర దాచిపెట్టిందా? అంత భయపడేవాళ్లా నేనంటే? పిల్లలు కూడా అంతేనేమో? నాకంటే తన దగ్గరే వారికి మాలిమి ఎక్కువ.

నాకు ప్రేమించడం రాదా? తెలపడం రాదా? ఎంత కష్టపడ్డాను వీళ్ల కోసం. రేయింబవళ్లు కష్టపడి సంపాదించింది వాళ్ల చదువుల కోసం, భవిష్యత్తు కోసమే కదా! వారి పట్ల కఠినంగా ఉండడం తప్పా!

నేనలా ఉన్నందువల్లనే వాళ్లలా జీవితంలో సెటిల్ అవ్వగలిగారేమో అనే ఆలోచన కలగదా?

ఏదైతేనేం నేను మాత్రం ఓడిపోయాను. వారిని ప్రేమించానో లేదో తెలీదు కానీ మనుషుల్ని దగ్గర చేసుకోలేకపోయాననే బాధ మాత్రం నన్ను విడిచిపోదు.

అర్థరాత్రి ఎప్పటికో పుస్తకం మూసేసి వెళ్లి పడుకుంది బెడ్రూంలో. నన్ను పూర్తిగా మరిచిపోయిందనే సంగతి మింగుడు పడకుండా ఉంది.

నాకేం చెయ్యాలో తోచలేదు. తనని కిటికీలోంచి అలాగే గమనిస్తూ ఆ చీకట్లో అలాగే పొదలమాటున ఉండిపోయాను.

* * *

సూర్యుడు లేవకముందే లేచి పనుల్లో పడిపోవడం అలవాటు తనకి. ఆ అలవాటు ఇంకా మానలేదు. నేనెప్పటికో నిద్ర లేచేవాడిని. రోజూలాగే లేచింది. నేను లేచే ఉన్నాను. నిద్ర మరచి ఆర్నెల్లవుతోంది మరి.

బ్రష్ చేసుకుని, ఫ్రిజ్‌లో ఉన్న పాల పాకెట్ తీసి కాఫీ చేసుకుంది. పెద్ద మగ్‌లో వేడి వేడి కాఫీ తాగుతూ పుస్తకం తీసుకుని వరండాలోకి వెళ్లిపోయింది... సూర్యుడ్ని ఆహ్వానించడానికి.

కనీసం ఇటువైపు చూపులు కూడా సారించలేదు. అసలీ ఇంట్లో కాఫీ తాగడం నాకు చోద్యంలా తోస్తోంది. ఇంట్లో ఎప్పుడూ 'టీ'నే. మరిప్పుడెందుకిలా మారింది తను.

ఈ ఆర్నెలల్లో నా కళ్ల ముందు జరుగుతున్న మార్పులు నాకు వింతగా తోస్తున్నాయి. అసహనం రేకెత్తిస్తున్నాయి.

చిరాకు తెప్పిస్తున్నాయి.

దూరంగా కుక్క మొరిగిన శబ్దం. కిటికీలోంచి చూశాను. అతను... వెనకాలే డాల్మేషన్. చిర్రెత్తింది నాకు. వేగంగా వచ్చి తన పక్కనే చతికిలబడ్డాడు. డాల్మేషన్ అటు ఇటు పరిగెడుతోంది.

ఏదో అని లేచింది తను... వెనకాలే అతను.

"ఈమధ్య కాలంలో మీ ఇంట్లో కాఫీ ఘుమఘుమలాడుతోంది. మునుపటిలా 'టీ' తాగట్లేదా," అడిగాడతను.

"ఓ... నాకిష్టముండదు."

తన జవాబుకి బిక్కచచ్చి పోయాను. అతనికి కాఫీ తెచ్చిచ్చింది. కాఫీని ఆస్వాదిస్తూ కబుర్లాడుతున్నారు. ఎంత హాయిగా కూర్చున్నారిద్దరూ... ఏ హడావిడీ లేకుండా, ఏ పరుగులూ పెట్టకుండా... నింపాదిగా. కాలం కరిగిపోతుందనే ఆదుర్దా లేకుండా... తీరుబడిగా... ఒకరికొకరు తోడుగా.

నాలో తెలీని గగుర్పాటు. ఏదో అనిశ్చితి. స్థిమితంగా ఉండలేకపోతున్నాను. ఎందుకలా నా కళ్ల ముందే... జవాబుల్లేని ప్రశ్నలే అన్నీ. టాపిక్ వంట మీదికి మళ్లింది.

"ఈ రోజు నో బ్రేక్‌ఫాస్ట్... జస్ట్ బ్రంచ్."

"ఏంటీ స్పెషల్," అతని కుతూహలం.

"మామిడికాయ పప్పు, పచ్చిపులుసు."

"వావ్... బ్యూటీఫుల్ కాంబినేషన్... మే ఐ జాయిన్" బ్రంచ్‌కి పిలవకపోతే షూట్ చేసేట్టే ఉన్నాడు.

నాకు మండిపోతోందిక్కడ, ముక్క లేందే ముద్ద దిగదు నాకు.

"ఎనీ నాన్ వెజ్," అతని ఆశ.

"ఐయామె వెజిటేరియన్" నీళ్లు చిలకరించింది తను.

నేను దిమ్మతిరిగిపోయాను. ఒక్కొక్కటిగా కొడుతున్న షాక్‌లకి విలవిల్లాడిపోతున్నాను. తను... వెజిటేరియనా!

"ఆర్ యూ ష్యూర్' అతను.

"ఆబ్సల్యూట్లీ" తను.

"మరి ఇంతకు పూర్వం..."

అతనాగిపోయాడు.

"పచ్చడి మెతుకులు" గలగలా నవ్వింది, నేనుండే వైపు చూస్తూ. తన కళ్లల్లో కించిత్ బాధ కూడా కనిపించట్లేదు. పైగా తృప్తిగా నవ్వింది. హాయిగా నవ్వింది.

నాకు ఆరికాలిమంట నెత్తికెక్కింది, తన నవ్వు చూసి. నాన్‌వెజ్ అద్భుతంగా వండే తను, వెజిటేరియన్... అనే వాస్తవం జీర్ణం కాకుండా ఉంది. అస్తిమితంగా కదిలాను.

అప్పటివరకూ బయట తారట్లాడుతున్న డాల్మేషన్ వేగంగా లోపలికి వచ్చింది... అరుస్తూ... నేనుండే వైపు చూస్తూ.

"ప్లీజ్... దాన్ని బయటే ఉంచండి" అరిచేసింది తను.

అతనాశ్చర్యపోయాడు.

"ముందు దాన్ని తీస్కెళ్లి బయట కట్టెయ్యండి... ప్లీజ్," తన అభ్యర్థనలో భయం ధ్వనించింది.

అతను డాల్మేషన్‌ను తీసుకెళ్లి బయట వరండా పక్కన చెట్టుకి కట్టేసి వచ్చాడు.

"ఏమైందీ!... సడన్‌గా," అడిగాడు.

"నాకు కుక్కలంటే ఇష్టం ఉండదు," చెప్పింది.

"ఇప్పటివరకు ఎందుకు చెప్పలేదు, తీసుకొచ్చేవాడ్నే కాదుగా..." విస్తుపోయాడు.

"ఎందుకంటే... ఎందుకంటే... అవి చూపించే ప్రేమను నేను తట్టుకోలేను. వాటి విశ్వాసం ముందు మనుషులు మరుగుజ్జుల్లా కనిపిస్తారు. అందుకే..."

"ప్రేమించే వారిని ఇంకా ప్రేమిస్తారుగాని ఇలా ద్వేషిస్తారా?" ఆశ్చర్యపోయాడు.


"అవి చూపే ప్రేమ, విశ్వాసాల ముందు ఎవరైనా తక్కువే... ఇదిగో ఈ డాల్మేషన్ జీవితకాలం మహా అయితే పదీ పన్నెండేళ్లు. తరువాత అది చచ్చిపోతుంది. మనని ప్రేమించేవారు మన కళ్ల ముందే చచ్చిపోతే మనం భరించగలమా, దాని ప్రేమను మరువగలమా... అందుకే వాటిని దగ్గర తీయను, అలాంటి దాన్ని విడిచి ఉండలేను... నా వల్ల కాదు, ప్రేమను పొందకపోవడం వల్ల ఏమీకాదు... కానీ ఒక్కసారి ప్రేమించాక విడిచి ఉండడం కష్టం. ఈ ఆర్నెల్ల నుంచి నేను హాయిగా ఉన్నాను... నన్ను ఇలాగే ఉండనివ్వండి" కళ్లల్లో నీళ్లు తిరుగుతుండగా ఏడ్చేసింది.

అతను తనని దగ్గరగా పొదువుకుని నుదుటి మీద ముద్దు పెట్టుకున్నాడు. సాంత్వన కలిగినట్లుంది, ఒదిగిపోయింది.

నాకు నా విలువేంటో చెప్పకనే చెప్పినట్లనిపించింది. ఇక నాకు అక్కడ స్థానం లేదన్న సంగతి తెలిసిపోయింది. ప్రేమించడం తప్పుకాదు... దాన్ని వెలిబుచ్చకపోవడం చాలా పెద్ద తప్పని తెలుసు కున్నాను.

తెరిచి ఉన్న కిటికీ గ్రిల్స్ సందుల్లోంచి నిశ్శబ్దంగా బయటికి జారి... ఉత్తరం వైపు బయల్దేరాను.

కనిపించని నా వైపు చూస్తూ డాల్మేషన్ ఆరుస్తూనే ఉంది. ❀





సాయిబ్రహ్మానందం గొర్తి

# సినీ సాహిత్య సౌరభాలు

తెలుగు వారి జీవితాల్లో సినిమా ఒక అంతర్లీన భాగం. అలాగే సినిమా పాట కూడా.

నోట సినిమా పాట మ్రోగని తెలుగువారు అరుదుగా వుంటారు.

ఇప్పటి వరకూ ఎన్నో వేల సినిమా పాటలు వచ్చాయి. ఎంతో మంది కవులూ, సినీ గేయకారులూ పాటలు రాసారు.

సినిమా పాటల్లో కవిత్వం సున్నా అని నిట్టూర్చే వారూ వున్నారు. ఎందుకంటే పాటకి వరస (ట్యూను), లయ ముఖ్యం. ఒక రాగాన్ని అనుసరించి లయ బద్ధంగా వెళుతుంది. కవిత్వం జొప్పించడం శ్రమతో కూడుకున్న వ్యవహారం. పైగా సినిమా పాట అంటే ఒక సందర్భానికి రాయాలి. ఇలాంటి నిబంధనలతో కూడిన ప్రక్రియ.

సంగీతం గుండె అయితే, మంచి సాహిత్యం పాటకి ఊపిరి. పాటకి సంగీతపరమైన వరస (ట్యూన్) ప్రాణం. చెవుల్ని పట్టి వుండేది అదే. ఆ తరువాతే సాహిత్యం. ఒక్కోసారి మంచి ట్యూను కుదిరినా, సాహిత్యం చప్పగా వుండడం వలన ఓ పట్టాన మనసుకంటదు. రెండూ సమపాళ్లల్లో ఉంటే ఆ పాట నాలుకల మీద నర్తిస్తుంది, ఎన్నేళ్లైనా.

మనకున్న సినీగేయ కవుల్లో చాలామంది గొప్ప వారున్నారు. మల్లాది, పింగళి, కృష్ణశాస్త్రి, శ్రీశ్రీ, ఆత్రేయ, ఆరుద్ర, వేటూరి- ఇలా చాలా పెద్ద జాబితానే వుంది. వీళ్లందరూ వందలకొద్దీ పాటలు రాశారు.

కొన్ని అద్భుతమైనవి; మరికొన్ని సాదాసీదావి. ఏ పాట రాసినా వారి ముద్రా, శైలీ మనకి తెలిసిపోతుంది. వినీ వినగానే ఫలానా పాట ఆత్రేయ రాశారు, లేదంటే వేటూరి రాశారు అనుకుంటూ ఒక అభిప్రాయానికి వచ్చేస్తాం.

అలా కాకుండా కేవలం పుంజీడు పాటలు కూడా రాయని కొన్ని మధురమైన పాటలు రాసిన వాళ్లూ వున్నారు. వీటిలో కవిత్వమూ, సంగీతమూ సమపాళ్లల్లో కలిసి మంచి పాటలుగా ఇప్పటికీ మనల్ని అలరిస్తూనే వున్నాయి. ఈ పాటలు నా వరకూ ఆణిముత్యాలు.

ఇప్పుడు ప్రస్తావించబోయే పాటల గురించి చదువుతున్నా, ఏ యూట్యూబులో విన్నా ఇవి ఏ కృష్ణశాస్త్రో, ఆత్రేయో, ఆరుద్రో, వేటూరో రాశారనుకుని భ్రమపడతాం. ఆ పాటలు వారు రాయలేదని తెలిస్తే ఆశ్చర్యపోతాం. ఎందుకంటే మనకి ప్రతీ సినీకవి శైలీ అంతగా పట్టేసింది.

❖ ❖ ❖

'కథానాయకురాలు' అని 1971 ప్రాంతాల్లో ఒక సినిమా వచ్చింది. సినిమా అంతగా ఆడలేదు కానీ ఈ పాట మాత్రం దాదాపు అన్ని రేడియో స్టేషన్లలోనూ మారుమ్రోగేది. ఆ పాట:

ఈ యుగళగీతం వినగానే లేదా చదవగానే చటుక్కున మెదిలే కవి కృష్ణశాస్త్రి.

కుసుమాలూ, మకరందాలూ, హరిచందనాలూ, సోయగాలూ, హరివిల్లులూ, మరులూ, మధుపాయిలూ ఇవన్నీ చూస్తే కృష్ణశాస్త్రి అనుకోవడంలో తప్పేమీలేదు. పైగా ఈ పాటలో విలోమ ధ్వని కూడా వుంది.



*తనువా? హూ హూ - హరిచందనమే!*
*పలుకా? హూ హూ - అది మకరందమే!*
*కుసుమాలు తాకగనే*
*నలిగేను కాదా ఈ మేనూ*

*నీ సోయగాలు కనుసైగ చేసే*
*అనురాగ లతలు బంధాలు వేసే*
*హరివిల్లునై ఈ విరిబాణమే*
*గురి చూసి హృదయాన విసిరేయనా*
*నిను చేరనా - మురిపించనా? ॥తనువా॥*

*నీ కోసమే ఈ నవ పారిజాతం*
*విరబూసి నీ ముందు నిలిచిందిలే*
*మధుపాయినై మరు లూరించనా*
*ఉయ్యాల జంపాలూగించినా*
*లాలించనా - పాలించనా! ॥తనువా॥*

పూవులు సున్నితమైనవి. అవి కాస్త బలంగా తాకితే చాలు వాడిపోతాయి. కానీ ఈ పాటలో పువ్వులు తాకితే శరీరం నలిగి పోతుందట.

ఇదొక చమత్కారం. హరివిల్లులా మారి పూల బాణాన్ని గురి చూసి హృదయాన్న విసురుతుందట. ప్రియుడు అందు కోవలసిందే అన్నట్లు.

ఆకులూ, పూవులూ, లతలూ అనగానే కృష్ణశాస్త్రి గుర్తుకు రాక మానదు.

కానీ ఈ పాట రాసింది కె. విజయరత్నం. పట్టు మని నాలుగు పాటలు కూడా లేవు ఈ కవి రాసినవి.

రాశి కాదు, వాసి ముఖ్యం అన్నదానికి ఈ పాటొక ఉదాహరణ. సాహిత్యమూ, సంగీతం జోడు గుర్రాలా పరిగెత్తించే పాటిది.

ఈ పాట విని కె.వి మహదేవన్ సంగీతం అని అనుకునే ఆస్కారముంది.

కథానాయకురాలు సినిమాకి సంగీతం కూర్చింది- ఎ.ఎ. రాజ్.

ఈ పాట పాడింది సుశీలా, బాలసుబ్రహ్మణ్యం.

* * *

జీవితం ఒక క్షణ భంగురం. కోరికలు మనుషుల్ని కాల్చేస్తాయి. ఆశలు హరిస్తాయి. ఇది తెలిసీ మనిషి మారడు. ఆశలు చంపుకోడు; కోరికల్ని వదులుకోడు. వీటి చుట్టే ప్రతీ మనిషీ గుండ్రంగా తిరుగుతూ ఉంటాడు.

చిన్ని జీవితాన్ని అలతి పదాలతో అందంగా అల్లిన ఈ పాట అజరామరం. ఈ వేదాంతానికి అతికి నట్లుగానే సంగీతమూనూ.

జీవితం ఇరుసులో చిక్కుకున్న మనిషి ఒక రంగుల రాట్నం. అదే ఆర్భాటం; అంతే ఆరాటం.

ఈ పాట విని ఏ ఆత్రేయో, ఆరుద్రో రాశారని భావిస్తాం. ఎందుకంటే వారు రాసిన ఇదే తరహా పాటలు విని వున్నాం కనుక.

వీరెవరూ కాదు; ఈ పాట రాసింది భుజంగ రాయ శర్మ. స్వతహాగా భుజంగరాయ శర్మ కవి. కానీ సినిమాలకి పాట లెప్పుడూ రాయలేదు. ఇదే మొదటి పాట.

ఈయన కూచిపూడి నృత్య నాటకాలు రచించారు. వాటిల్లో పాటలు రాసిన అలవాటు వుంది. కాకపోతే సినిమా పాటలే ఎప్పుడూ రాయలేదు.

ఈ సినిమా పాటలు కూడా ఒకటి రెండు పాటలు మించి రాయలేదు.

ఇంత పదునైన కలం ఇలా ఒకటీ అరా పాటలతో ఆపేయడం మన దురదృష్టం. ఆపేయడం అనే కంటే అవకాశం రాలేదనే సరిపెట్టుకోవాలి.

ఈ 'రంగులరాట్నం' సినిమా 1966లో వచ్చింది.

ఈ పాటకి సంగీతం ఇచ్చింది సాలూరి రాజేశ్వర రావు, బి. గోపాలం.

కలిమి నిలవదు
లేమి మిగలదు
కలకాలం
ఒక రీతి గడవదు
నవ్విన కళ్లే చెమ్మగిల్లవా
వాడిన బ్రతుకే పచ్చగిల్లదా
ఇంతేరా ఈ జీవితం
తిరిగే రంగుల రాట్నమూ

ఏనుగు పైని నవాబు
పల్లకిలో షరాబు
గుర్రము మీద జనాబు
గాడిద పైని గరీబు
నడిచే దారుల గమ్యమొక్కటే
నడిపే వానికి అందరొక్కటే ॥ఇంతేరా॥

కోరిక ఒకటి జనించు
తీరక ఎడద దహించు
కోరనిదేదో వద్దు
శాంతి సుఖాలను తెంచు
ఏది శాపమో ఏది వరమ్మో
తెలిసీ తెలియక అలమటించుటే ॥ఇంతేరా॥

ఆగదు వలపు - ఆగదు వగపు
ఆరదు జీవనమాగదు
ఎవరు కులికినా
ఎవరు కుమిలినా
ఆగాదు కాలం ఆగదు ॥ఇంతేరా॥



పాట పాడింది ఘంటసాల. పాటలో ఒక్కో అక్షరం చెవుల తుప్పు వదిలించేస్తాయి. అంత స్పష్టంగా వినిపిస్తుంది. సాధా రణంగా పాటల్లో ఒక పదం అంత్యాక్షరం, దాని వెనువెంటనే వచ్చే పదం మొదటి అక్షరం ఒకటే అవడం అరుదు. పాడేవాళ్లకి కష్టం కూడా.

ఈ పాటలో ఒక చరణంలో - తీరక ఎడద దహించు - అని వుంటుంది. పాడేటప్పుడు ఎడదలోని ద, దహించులోని ద కలిపి పాడే అవకాశముంది. కానీ ఘంటసాల ఈ రెండక్షరాలూ స్పష్టంగా వినపడేలా పాడటం ఆయన గొప్పదనం. మరోసారి విని చూడండి. మీకే తెలుస్తుంది.

❖ ❖ ❖

తెలుగువాళ్లకి వేంకటేశ్వరస్వామి ఇలవేలుపు. ఆపద మొక్కులవాడనీ, ఆపద్బాంధవుడనీ నమ్ముతూ ఏడుకొండలూ ఎక్కుతారు. నమో వేంకటేశా..., నీ కొండకు నీవే రప్పించుకో... ఇలాంటి పాటలే ఎక్కువగా వింటూ ఉంటాం. సాధారణంగా భక్తి పాటలు అంటే తాదాత్మ్యంతోనే ఉంటాయి.

కానీ క్రింది ఉదహరించిన ఈ పాట శృంగార భక్తిగీతం. శృంగారం, భక్తీ ఒకేచోట ఇమడవు. కానీ కవికి సాధ్యం కానిదంటూ ఉండదు.

వేంకటేశ్వర స్వామిలోని శృంగారతత్వాన్ని భక్తితో ముడి వేసి రాయడం అరుదుగా కనిపిస్తుంది. ఇదీ ఈ పాటలో ప్రత్యేకత.

నిలిచిపోవడాలూ, కలుపుకోవడాలూ, సిరీ, మగసిరీ, మనువూ, మనసూ కలిసిన శృంగార శ్రీనివాసుని మీద భక్తిగీతం.

ఈ పాట 'అల్లరి పిల్లలు' సినిమాలోది. ఈ పాట రాసింది సి.ఎస్.రావు. ఆయనే ఈ సినిమా దర్శకుడు కూడా.

సి.యస్.రావు రాసిన పాటలు రెండే రెండు. అందులో ఈ పాట మాత్రం గొప్పది. అలాగే సంగీతం కూడా. మంచి యుగళ భక్తి గీతం అనుకోవాలి.

ఈ పాట బాల సుబ్రహ్మణ్యం, సుశీల పాడారు.

❖ ❖ ❖

శ్రీ చక్ర శుభ నివాసా
స్వామి జగమేలు చిద్విలాసా
నా స్వామి శృంగార శ్రీనివాసా

ఆత్మనూ నేనంటివీ
దేవ పరమాత్మ నీవేనంటివి
నీలోన నిలిచిపోనా
నాలోన కలుపుకోనా
నా స్వామి శృంగార శ్రీనివాసా ॥శ్రీచక్ర॥

కలవాడివనీ
సిరి కలవాడివనీ
మగసిరి కలవాడివనీ
మనసు పద్మావతికిచ్చి
మనువు మహలక్ష్మికిచ్చినా
స్వామి శృంగార శ్రీనివాసా ॥శ్రీచక్ర॥

కొన్ని పాటలు నిప్పు కణికల్లాంటివి. ఎర్రగా మెరవడమే కాదు, మనసుని నిలువునా కాల్చేస్తాయి. వినేకొద్దీ మనసుని ఆర్చేస్తాయి. బాధలోకి నెట్టేస్తాయి. ఈ పాటలో వున్న సాహిత్యం అలాంటిది. వింటే మాట పెగలదు. మనసు చెమర్చకుండా వుండదు.

కాలం ఒక్కసారి విసిరి కొట్టిందంటే గుడిలో దీపామైనా, పూరి గుడిసెలో దీపమైనా ఆరక మానదు. దానికి ఎక్కువ తక్కువలు లేవు. మనిషి పుట్టడం, గిట్టడం సహజం. ఏరు ఎంత తోడినా ఎండదు; పోయారని ఎంత చేడ్చినా చిన్న పొంత కూడా నిండదు. ఈ సత్యం చెంపమీద కొట్టినట్లుంటుంది.

ఆవునీ, ఆడదాన్నీ పోలుస్తూ స్త్రీ గొప్పదనాన్ని చెప్పే పాట ఇది. పురుడు అంటే మరో జన్మ ఆడ దానికి. తనకి కష్టమనిపించినా మనిషికి జన్మనిస్తుంది.

బొడ్డు పేగు తెగిపడ్డ రోజు తలుచుకుంటే చాలు ఆడదంటే అర్థమవడానికి అని అంటాడు కవి. అంతే కాదు- మనుషులందరూ ఒకటే; అందరిలోనూ అదే చీమూ, అదే నెత్తురూ; మేడ మీదున్నా, గూడులో వున్నా.

ఒక్కసారి ఊపిరాగితే ఎవరికీ తేడా లేదు. ఇద్దరికీ పాడె ఒకటే; వల్లకాడు కూడా ఒకటే. అలాంటప్పుడు ఈ తార తమ్యాలు ఎందుకు అని బాధగా ప్రశ్నిస్తాడు సమాజాన్ని. రక్తనాళాలని తూముతో పోలుస్తాడు కవి.

యాతమేసి తోడినా
ఏరు ఎండదు
పొగిలి పొగిలి ఏడ్చినా
పొంత నిండదు
దేవుడి గుడిలోదైన
పూరి గుడిసేలోదైనా
గాలి ఇసిరి కొడితే
దీపముండదు
ఆ దీపముండదు
యాతమేసి తోడినా ఏరు ఎండదు
పొగిలి పొగిలి ఏడ్చినా పొంత నిండదు

పలుపుతాడు మెడకేస్తే పాడి ఆవురా
పసుపుతాడు ముడులేస్తే ఆడదాలిరా
కుడితి నీళ్లు పోసినా అది పాలు కుడుపుతాదీ
కడుపు కోత కోసినా అది మణిసికే జన్మ ఇస్తాది
బొడ్డు పేగు తెగిపడ్డ రోజు తలుసుకో
గొడ్డు కాదు ఆడదనే గుణం తెలుసుకో

యాతమేసి తోడినా ఏరు ఎండదు
పొగిలి పొగిలి ఏడ్చినా పొంత నిండదు

అందరూ నడిసొచ్చిన తోవ ఒక్కటే
చీము నెత్తురులు పారే తూము ఒక్కటే
మేడ మిద్దెలో ఉన్నా చెట్టునీడ తొంగున్నా
నిదర ముదర పడినాక పాడె ఒక్కటే
వల్లకాడు ఒక్కటే
కూత నేర్సినోళ్ల కులం కోకిలంటరా
ఆకలేసి అరిసినోళ్లు కాకులంటరా

యాతమేసి తోడినా ఏరు ఎండదు
పొగిలి పొగిలి ఏడ్చినా పొంత నిండదు



జానపద గేయమైనా ఒక అద్భుతమైన పాట. రాసింది జాలాది. 'ప్రాణంఖరీదు' సినిమాలోనిది. అప్పట్లో ఈ పాట ప్రతీరోజూ రేడియోలో వినిపించేది.

మనమేవిటో చెంప చెళ్లుమనిపించే పాట. కంట నీరు రాకుండా వుండదు, ఈ పాట వింటూంటే.

ఈ పాటకి సాహిత్యమే అన్నీ. సాహిత్యం సంగీతాన్ని వెనక్కి నెట్టేసే అరుదైన పాటల్లో ఇదొకటి. అందుకే ఇది గొప్ప పాట.

జాలాది రెండు పదుల పాటలు రాసినా ఆయన కలం ఝుళిపించిన మెరుపు కణిక ఈ పాట.

సంగీతం కూర్చింది చక్రవర్తి.

సంగీతాన్ని మించి సాహిత్యం ఒక మెట్టు పైనున్న పాట.

బాల సుబ్రహ్మణ్యం పాడిన పాటల్లో ఇదొక ఆణిముత్యం.

❖ ❖ ❖

కొన్ని పాటలు మనల్ని రంజింపచేస్తాయి; ఇంకొన్ని ఆశలు పుట్టిస్తాయి; మరి కొన్ని బాధ పెడతాయి; వేదాంతం బోధిస్తాయి.

కానీ కొన్ని పాటలు వింటే మనల్ని ఎల్లవేళలా వెంటాడుతూనే ఉంటాయి.

అలాంటి పాట ఇది. నావరకూ ఈ పాట ఎప్పుడు విన్నా రెండు మూడురోజులు వెంటాడుతూనే ఉంటుంది, జ్వరం వచ్చినపుడు మింగే చేదు మందులా. గొంతు దిగకపోయినా మనకోసమే తీసుకుంటాం.

ఈ పాటకి కూడా సాహిత్యమే చుక్కాని. పాటని పది లంగా మనసు ఒడ్డుకి చేరుస్తుంది.

నిరాశ, నిస్పృహ కలిగిన ఒక స్త్రీకి ఒక చిన్న ఆశ కొండంత ఆసరా.

నిదురించే తోటలోకి పాట వచ్చి నిరాశ కన్నీళ్లు తుడు స్తుంది. కమ్మటి కలనిస్తుంది.

నిరాశతో గొంతు పూడుకుపోతే స్వరం అందించి వేణువులా చేసిన ఒక కల లాంటి పాట. సినిమా సాహిత్యంలో ఈ పాట ఒక ఆమని కోయిల.

ఇలాంటి పాటలకి వివరణ ఇవ్వడం కవిని అగౌరవ పరిచి నట్లే లెక్క. మరలా మరలా వినడమే ఈ పాట కిచ్చే గౌరవం.

ఈ పాట రాసింది గుంటూరు శేషేంద్రశర్మ. నిజమైన కవులు పాటలు రాస్తే పాటకి కిరీటం పెట్టినట్లే! శేషేంద్రశర్మ రాసిన పాట ఇదొక్కటే.

అరుదైన అద్భుతమైన పాట.

ఈ పాట 'ముత్యాలముగ్గు' సినిమాలోనిది. అప్పట్లో ఈ సినిమా ఒక సూపర్ డూపర్ హిట్. రావు గోపాల్రావు డైలాగుల కోసమే పలుమార్లు సినిమా చూసిన వాళ్లున్నారు. సినిమా అంతా ఒకెత్తు; ఈ పాట ఇంకొక ఎత్తు. చిరుగాలి మన చెవుల్ని తాకుతూ పోతుంది.

ఈ పాటకి వరస కట్టింది ఎవరో కాదు? సంభాషణలకి కూడా సంగీతం కట్టగల కె.వి మహదేవన్.

❖ ❖ ❖

సుమారు 1979 ప్రాంతాల్లో 'గాలివాన' అనే సినిమా వచ్చింది. నటుడు గిరిబాబు కొడుకు బోసుబాబుని పరిచయం చేస్తూ వచ్చిన మొదటి సినిమా. అంతా కొత్త నటీనటులే. సినిమా అంతగా ఆడలేదు. ఈ గాలివాన సినిమాలో ఒక పాట మాత్రం ఆలిం డియా రేడియో స్టేషన్లో తెగ మారుమ్రోగిపోయేది.

ప్రేయసి అందాన్ని ఇంత సొగుసుగా వర్ణించే పాట వినడానికే కాదు, సాహిత్యం చదువుకున్నా కూడా హాయిగా వుంటుంది. ఈ పాటనిండా అలతి పదాలే- భావం మాత్రం అంబరాన్ని తాకుతుంది.

నిదురించే తోటలోకి పాట ఒకటి వచ్చింది
కన్నుల్లో నీరు నింపి కమ్మని కల రేపింది
రమ్యంగా కుటీరాన రంగవల్లులద్దింది
దీనురాలి గూటిలోన దీపంగా వెలిగింది
శూన్యమైన వేణువులో ఒక స్వరం కలిపి నిలిపింది
ఆకురాలి అడవికి ఒక ఆమని దయ చేసింది
విఫలమైన నా కోర్కెలు వేలాడే నా గుమ్మంలో
ఆశల అడుగులు వినబడి అంతలో పోయాయి
కొమ్మల్లో పక్షుల్లారా గగనంలో మబ్బుల్లారా
నది దోచుకుపోతున్న నావను ఆపండి
రేవు బావురుమంటోందని నావకు చెప్పండి



అప్పటికే వేటూరి హవా వచ్చేసింది. దాదాపు వేటూరి పాట లేకుండా సినిమా వుండేది కాదు.

ఈ పాట రాసినా తీరూ, పదాల పొందికా చూసి వేటూరి పాటేనని అందరూ అనుకునేవారు. ఈ పాట రాసింది ఆయన కాదని తెలిస్తే ఆశ్చర్యపోతాం. ఈ పాటకి రచన చేసింది కొంపెల్ల శివరాం. ఈయనా అంతే కేవలం మూడంటే మూడు పాటలు రాశారు. ఈ పాట, ముఖ్యంగా సాహిత్యం అద్భుతం గా అమరింది. పాటలో సంగీతం మామూలుగా అనిపించినా సాహిత్యం పాటకి కొత్త వన్నెలు తీసు కొచ్చింది.

సాధారణంగా ప్రకృతి అందాలు ప్రేయసికి అన్వ యించి చెప్పడం చూస్తూనే ఉంటాం. నీ రూపు చంద్ర బింబంలా వుంది. నీ సొగసు మల్లెపూలని మించి పోయిందీ, ఇలా వుంటాయి. ఈ పాటలో మాత్రం ప్రేయసి అందాలు ప్రకృతికి అలంకరణగా చూపిం చడంతో కొత్త అందాలు వచ్చాయి. నవ్వితే సొగసు కరిగి పోతుంది. నదిలాంటి నీ నడక వలన భూదేవికి ఆకుపచ్చ చీర దొరికింది వంటి భావాలూ కొత్తదనం తీసుకొచ్చాయి.

❖ ❖ ❖

మోహన్ బాబు తీసిన సినిమాల్లో ఖచ్చితంగా జేసుదాస్ పాట ఒకటుంటుంది. ఈ సెంటిమెంటు గృహప్రవేశం సినిమాలో 'దారి చూపిన దేవతా...' పాట ప్రాచుర్యం పొందడంతో మొదలయ్యింది. ఆ పరంపరలోనే 1990లో 'అల్లుడుగారు' అనే సినిమా వచ్చింది. అందులోనూ జేసుదాస్ పాడిన యుగళ గీతం ఒకటుంది. ఆ పాట హిట్ అయ్యింది. సంగీతం కంటే సాహిత్యం మరింత బావుంది. అప్పుడూ షరా మామూలే! వేటూరే రాసుంటారని అందరూ అనుకున్నారు. తీరా చూస్తే ఆ పాట రాసింది- గురుచరణ్ అన్నాయన. పేరెప్పుడూ ఎక్కడా వినింపించలేదు కూడా. తరువాత ఎక్కడో మోహన్‌బాబు ఇంటర్వ్యూ లో చెప్పారు- ఆ పాట వాళ్ల పిల్లలకి ట్యూషన్ చెప్పే గురుచరణ్ అనే ఆయన రాసిందని. పైగా ఈ గురుచరణ్‌గారే బ్రతిమాలి మరీ రాశారట. పిల్లల గురువుగారన్న గౌరవంతో ఆయన ఒప్పుకున్నారట. తీరాచూస్తే పాట అద్భుతం. అన్నీ అమరినట్లు కుదిరాయి.

ఈ పాటని జేసుదాస్, చిత్ర పాడారు. పాట కట్టింది ఇంకెవరూ? మన కె.వి.మహదేవనే.

సినిమాలో హీరో ఒక మూగమ్మాయితో ప్రేమలో పడతాడు. ఆ సందర్భానికి రాసిన పాట ఇది.

ముద్దబంతి నవ్వులో మూగ బాసలూ - అంటూ మొదలైన పాట చక్కటి సాహిత్యంతో సాగుతుంది.

ఈ గురుచరణ్ అన్నాయన రాసిన ఏకైక పాటిది.



గల గలమని నవ్వకే
సొగసు కరిగి పోతుంది
చిలిపి కళ్లు మూయకే
చీకటి పడిపోతుంది

గుండె తలుపు తట్టకూ
కోర్కె రేగిపోతుంది
కొంగు బట్టి లాగకూ
వలపు వొలికిపోతుందీ

నదిలా నువు నడిచినంతనే
భూదేవికి ఆకుపచ్చ చీర
చీరల్లే నను నిలువు చుట్టుకోకు
బంధాలు ఓ మేనబావ నీకు

తొలి వెన్నెల మాలలల్లుకున్నా
నీ చల్లని నీడ కోరుకున్నా
చలిగాలితో కబురులంపుకున్నా
నీ రూపే మదిని నిలుపుకున్నా

ఆ ఒక్కటీ ఆయన్ని గుర్తుండేలా చేసింది.

అదీ సాహిత్యం గొప్పదనం.

❖ ❖ ❖

వైవిధ్యం కోసం ఒక్కో రకమైన భావాన్ని చెప్పే పాటలు ఎన్నుకున్నాను.

అవీ మన నాల్కలపై నలగని రచయితల నుండి జాలు వారిన గేయ సుగంధాలు. ఇలాంటి ఇంకా వున్నాయి. ఒకటో రెండో పాటలు రాసిన సాహిత్య కారులు జల్లిన పరిమళాలివి. ఎన్నిసార్లు విన్నా విసుగు వుండదు ఈ పాటలకి.

ఇవి కాకుండా ఇంకా కొన్ని మధురమైన పాటలున్నాయి కానీ, నా వరకూ ఇవి అద్భుతమైన పాటలు.

సంగీతాన్ని తోసి రాజన్న సాహిత్య పరిమళాలు. వీలయితే యూట్యూబులో వినండి.


పాటకి సాహిత్యం ఎందుకు ముఖ్యమో మీరే నిర్ణయించుకుంటారు. ❁

ముద్దబంతి నవ్వులో మూగ బాసలు
మూసి ఉన్న రెప్పలపై ప్రేమలేఖలు
చదువుకునే మనసుంటే ఓ కోయిలా
మధుమాసమె అవుతుంది అన్ని వేళలా

బంధమంటు ఎరుగని బాటసారికీ
అనుబంధమై వచ్చింది ఒక దేవతా
బంధమంటు ఎరుగని బాటసారికీ
అనుబంధమై వచ్చింది ఒక దేవతా
ఇంత చోటులోనే అంత మనసు ఉంచి
నా సొంతమే అయ్యింది ప్రియురాలిగా

అందమైన తొలి రేయి స్వాగతానికి
మౌనగీతమై వచ్చింది పెళ్లికూతురూ
ఎదుటనైన పడలేని గడ్డిపూవునూ
గుడిలోనికి రమ్మంది ఈ దైవమూ
మాట నోచుకొని ఒక పెదరాలినీ
ఈ గుండెలో నిలిపావు గృహలక్ష్మిగా






# మోటర్ బైక్ పై
# యూరోలాగ్

శ్రీ బసాబత్తిన

**శనివారం, జూన్ 16**

**బ్రెగెంజ్, ఆస్ట్రియా**

ఇది చివరి రోజు.

మరి కొన్ని గంటల్లో యూరప్ ఖండం దాటి అమెరికా వెళ్లిపోతాము. దాదాపు పది రోజులు నుండీ వానకి తడుస్తూ, చలికి వణుకుతూ, ఎండలో మండుతూ సాగిన ప్రయాణానికి ముగింపు ఈరోజే! అపుడే వెళ్లిపోతున్నామన్న బాధ పెద్దగా లేదు. మళ్లీ వచ్చే బైకు ప్రయాణం వరకు గుర్తు చేసుకోవ డానికి సరిపడా అనుభవాలు మూటగట్టుకున్నాం. ఈరోజు మేము రెండు వందల ముప్పై కిలోమీటర్లు ప్రయాణించాలి. ఇందులో ప్రత్యేకతలేమీ లేవు. సాయంత్రం లోపల మ్యూనిక్ చేరుకోవాలి. మోటారు సైకిళ్లు తిరిగి ఇచ్చేస్తే పెద్ద బరువు తగ్గు తుంది. ఒక కోరిక మాత్రం మిగిలింది. అది ఆటోబాన్‌లో ప్రయాణించడం!

**ఉదయం పది గంటలు**

**బ్రెగెంజ్, ఆస్ట్రియా**

ప్రతి ఉదయంలాగా ఈరోజు హడావిడి లేదు. ఇక ఇంటికెళ్లిపోతామన్న ఆనందం తప్ప! వారం పై నుండి మాసిపోయిన బట్టలు పెరుగుతూ ఉన్నాయి. ఈరోజు ఒక జత వేసుకుంటే చాలు రేపు వేసుకున్న బట్టలతో డాలస్ వెళ్లిపోతాము. తాజా బట్టలు వేసు కుని, టిఫిన్లు ముగించి బండి ఇంజిన్ స్టార్ట్ చేసాను. టర్కీలో వాడిన హోండా కంటే బీయెండబ్ల్యూ సవారీ చాలా బాగుంది. హోండాతో ఎక్కడా మాకు ఇబ్బంది కలగలేదు. జపనీస్ బండ్లకి, జర్మన్ బండ్లకి తేడా ఉంటుంది కదా! హోండామీద నేను కూర్చున్నపుడు స్టాండ్ వెయ్యాలంటే కొంచెం ఇబ్బంది అయ్యేది.






బీయెండబ్ల్యూలో సీట్ ఎత్తు తగ్గించుకోవచ్చు. అందుకే ఇది నాకు ఇంకొంచెం బాగా నచ్చింది.

సరదాగా ప్రయాణిస్తూ మధ్యాహ్న భోజనం సమయానికి ఒక చిన్న గ్రామానికి చేరుకున్నాము. కొండ దిగువగా ఒక చిన్న రెస్టారెంటు. బయట బెంచీల మీద కూర్చుని తినాలి. రెస్టారెంట్ ఆవరణలో కొన్ని మేకలని పెంచుతున్నారు. చుట్టూ పచ్చని పొలాలు. రోడ్డుకి అవతల ఉన్న పొలంలో ఒక యువతి ట్రాక్టరుతో దున్నుతూ ఉంది. మేము భోజనం చేసే సమయానికి కొంతమంది గుంపుగా అక్కడకి వచ్చారు. అందరూ సరదాగా నవ్వుతూ, తుళ్లుతూ ఉన్నారు. వాళ్లని ఆరా తీస్తే తమ స్నేహితుడికి బాచెలర్ పార్టీ చేసుకుంటున్నామని చెప్పారు. పెళ్లి కావలసిన కుర్రాడి చేత సామాను మోయిస్తూ అప్పుడపుడూ అతన్ని బూటు కాళ్లతో తంతున్నారు. అతన్ని కొడుతున్నారన్న బాధకంటే పెళ్లి చేసుకుంటున్నాడన్న విషయం తెలిసి జాలి కలిగింది.

భోజనం తర్వాత ఆటోబాన్ హైవే మీద ప్రయాణం మొదలుపెట్టాము. జర్మనీలో ఆటోబాన్ నిర్మాణం 1920లో మొదలయ్యింది. 1933లో నాజీల ప్రభుత్వం వచ్చాక నిర్మాణం వేగవంతమయింది. 2016 నాటికి ఆటోబాన్ విస్తీర్ణం 12933 కిలోమీటర్లు. దీని ప్రత్యేకత ఏమిటంటే ఈ హైవేమీద కొన్ని చోట్ల స్పీడ్ లిమిట్ లేదు. పిండికొద్దీ రొట్టె, కారు కొద్దీ స్పీడు! మేము హైవే ఎక్కగానే మాలో స్పీడుగా వెళ్లే మోటారు సైకిళ్లు మమ్మల్ని దాటుకుని వెళ్లిపోయాయి. మేము కూడా హైస్పీడులో స్లోగా వెళ్లే లైనులో వెళ్లాము. జర్మన్ కార్లన్నీ రాకెట్ స్పీడులో వెళ్తూ ఉన్నాయి. ఆటోబాన్ మీద ప్రయాణించడం నిజంగా ఒక వింత అనుభవం!

సాయంత్రానికి మ్యూనిక్ చేరుకున్నాము. ముందుగా బైకు రెంటల్ షాపుకి చేరుకున్నా వాళ్లు మోటారుసైకిళ్లు తిరిగి ఇచ్చేసి నగర విహారానికి బయలుదేరారు. షాపులో ఇద్దరే పని చేస్తున్నారు. ఒకరు రెంటల్ పేపర్లు చూస్తూ ఉండగా ఇంకొకతను మోటారు సైకిళ్లని జాగ్రతగా పరిశీలిస్తూ వాటిని గరాజులో ఉంచుతున్నాడు. బైకుకి ఉన్న రెండు అద్దాలను పరిశీలిస్తూ వాటికి మట్టి అంటిందేమో అని చూస్తున్నాడు. మోటారుసైకిల్ కిందపడితే పక్కనున్న




అద్దానికి మట్టి అంటక మానదు. బైకుని తుడిచినా ఈ అద్దానికి ఉన్న మట్టి వల్ల అది పడిందా, లేదా చెప్పేయచ్చు! అతనికి తెలివికి మేము ఆశ్చర్య పోయాము.

కొంతమంది మా ప్రయాణానికి ముందే మ్యూనిక్ నగరం చూసి ఉన్నారు. వీళ్లతో మా లగేజీ వూబర్ వానులో ఎక్కించేసి హోటల్‌కి పంపేశాము. నేను, రమేష్, రామ్, రాం భార్య సోనియా, కేకే మాత్రం కలిసి నగర విహారానికి వెళ్లాము.

అనుకోకుండా అదేరోజు మ్యూనిక్ నగరం తన పుట్టినరోజు జరుపుకుంటుంది. నగరం నడిబొడ్డులోని మేరీ స్క్వేర్ చుట్టూ ప్రజలందరూ కలిసి సంబరాలు జరుపుకుంటున్నారు. విందు, వినోదాలతో మేరీ స్క్వేర్ సందడిగా ఉంది. అద్భుతమైన చారిత్రాత్మక కట్టడా లతో ఆ ప్రాంతం చాలా అందంగా ఉంది. 1638లో స్వీడన్ పాలన అంతరించినందుకు గుర్తుగా మేరీ స్క్వేర్ నిర్మించుకున్నారు. ఓపిక ఉన్నంతసేపు అక్కడ తిరిగి, తిని ఇక హోటల్‌కి తిరిగి వెళ్దామనుకున్నాము. అయిదు మంది కలిసి ఊబరులో హోటల్ వెళ్దామను కున్నాం. అదే జరిగి ఉంటే ఎంతో బాగుండేది!



మా ఎదురుగానే రైల్వే స్టేషన్. నడుచుకుంటూ లోపలకి వెళ్లి టిక్కెట్ కొనుక్కోకుండా ఒక రోజుకి సరిపోయే పాస్ తీసుకున్నాము. ఆ పాస్‌తో రోజంతా తిరగచ్చు. అపుడే వచ్చిన రైలు ఎక్కి కూర్చున్నాము. భోగీలో ఎక్కువమంది లేరు. మేము, ఇంకో ఇద్దరు కుర్రాళ్లు మాత్రమే ఉన్నారు. సరదాగా కబుర్లు చెప్పు కుంటూ ఆనందంగా ఉన్న సమయంలో టికెట్ కలెక్టర్ వచ్చింది. మా టికెట్ బదులు పాస్ ఇచ్చాము. రైలు ఎక్కే ముందు పాస్‌ని యాక్టివేట్ చేసుకోవాలి. లేకపోతే అది చెల్లదు. ఈ విషయం రైలు మీద కూడా జర్మన్ భాషలో రాసి ఉంటారు.

"మీ టికెట్ చెల్లదు, ఫైన్ కట్టండి" అంది టికెట్ కలెక్టర్.

"మా దగ్గర పాస్ ఉంది కదా!" అని ఆమెతో కాసేపు వాదించాము.

టీసీ మాత్రం రూల్ అంటే రూలే అని ఆమె మాట మీద గట్టిగా నిలబడింది.

"మేమందరం అమెరికా నుండి వచ్చాము. మాకు బాష కూడా రాదు, అందుకే చదవలేక పోయాము" అని సర్ది చెప్పడానికి ప్రయత్నించాము.

అమె ఒప్పుకోకపోగా "నాకు బాకప్ కావాలి" అని ఫోనులో పోలీసుని పిలిపించుకుంది.

మీరు ఫైన్ కట్టండి, లేకపోతే అందరినీ జైలుకి తీసుకువెళ్తాను అని చెప్పింది.

యాత్రికులతో ఇలాగేనా ప్రవర్తించేది? ఇలా అయితే ఇంకోసారి మీ దేశానికి రాము అని గట్టిగా చెప్పాము.

అక్కర్లేదు, మీరు మళ్లీ రాకపోయినా పరవాలేదు అని ఆమె నెమ్మదిగా చెప్పింది.

ఇంత మాటన్నాక "సరే, మేము జైలుకి రెడీ" అని చెప్పాము.

రైలులో ఉన్న ఒక కుర్రాడు అతని స్టేషనులో "ఇదొక రేసిస్ట్ దేశం" అని అరుచుకుంటూ దిగేసాడు.

అందరినీ ఏర్‌పోర్ట్‌లో ఉన్న రైల్వే ఆఫీసుకి తీసుకువెళ్లింది. అక్కడ పోలీసులతో కూడా ఇదే పరిస్థితి.

"ఫైన్ కట్టండి, లేకపోతే అందరినీ జైలులో పెడతాం" అన్నారు.

గత్యంతరం లేక ఫైన్ కట్టేసి "ఇక మళ్లీ మీ దేశానికి రాము" అని చెప్పాము.

"మీరు రాకపోయినా పరవాలేదు" అని ఒక పోలీసు అన్నాడు.


అప్పటి వరకు తియ్యగా సాగిన ప్రయాణంలో ఇలా చేదు కూడా కలిసింది. జీవితంలో అన్నిటినీ స్వాగతించాలి అని మాకు మేము నచ్చచెప్పుకుని హోటలుకి తిరిగి వెళ్లాము.

హోటలుకి చేరుకుని మిగిలిన మిత్రులని చూడగానే అప్పటివరకు పడ్డ మా కష్టాలని మర్చిపోయి సరదాగ కబుర్లు చెప్పుకున్నాము. పక్కరోజు ఎవరి విమానాలు వాళ్లు పట్టుకుని ఇంటికి చేరుకున్నాము.

(సమాప్తం)



# కొసరి పాటల కొసరాజు



❖ చంద్రహాస్

**కొసరాజు పేరు వినగానే రైతుజీవితదర్పణాలవంటి గేయాలు, తాత్వికగీతాలు, అజరామర హాస్యగీతాలు, ఇంకా వందలాది పల్లెటూరిపాటలు, జానపదగీతాలు, ప్రబోధగీతాలు సినీ సంగీత ప్రియులకు జ్ఞాపకానికి వస్తాయి.**


**కొసరాజు రాఘవయ్య గారిని తొలుత సినీరంగానికి తన 'రైతుబిడ్డ ' సినిమా ద్వారా పరిచయం చేసినవారు గూడవల్లి రామబ్రహ్మంగారు. మలిప్రవేశం, చాలా కాలానికి 'పెద్దమనుషులు ' సినిమాతో గానీ జరగలేదు.'పెద్ద మనుషులు', ఆ తర్వాత 'రాజు పేద' పాటల విజయం, 'రోజులు మారాయి' సినిమాకు దారి తీసాయి. 'రోజులు మారాయి' అఖండ విజయంతో కొసరాజు సినీరంగంలో స్థిరపడ్డారు.**


**మరో మూడు దశాబ్దాలపాటు, అంటే జీవించి వున్నంతకాలం ఆయన పాటలు వ్రాసినా ప్రథమార్థంలో ప్రధానంగా 1970 ప్రాంతాలవరకూ వచ్చిన కొసరాజు పాటలకు ఉన్న విస్తృతి, వైవిధ్యం, నైగనిగ్యం ఆయనను 'జానపద కవిసార్వభౌమ' బిరుదానికి అర్హుణ్ణి చేసాయి. ఆ పాటలలో మరికొన్నింటిని ఈ వ్యాసంలో చూద్దాం.**

## దుక్కిపాటి మధుసూదనరావు సినిమాలు

దుక్కిపాటి మధుసూదనరావుగారిని చిత్రసీమలో 'ప్రిన్సిపాల్' అనేవారు. పద్ధతులు, విలువలు, ఉత్తమ ప్రమాణాలతో ఆయన ముఖ్యంగా 'అన్నపూర్ణ' పతాకం మీద 50, 60 దశాబ్దాలలో కళకు కాసుకు వంతెన వేసిన, ఉత్తమమైన, ఆర్థికంగా మంచి విజయాలను చూసిన చిత్రాలనెన్నో నిర్మించారు. సంగీత సాహిత్యపరంగా ఈ రోజుకీ గుర్తుంచుకునే ఆణి ముత్యాల లాంటి అనేక పాటలు అన్నపూర్ణ సినిమాలలో వచ్చాయి.

దుక్కిపాటివారి సినిమాలతో కొసరాజు సహ ప్రయాణం తోడికోడళ్లు (1957) సినిమాతో మొదలైంది. ఆ సినిమాలోని పాటల విశేషాలు ఇంతకు మునుపు వ్యాసాలలో చూశాం. వీరి కాంబినేషన్‌లో చివరి సినిమా రాధాకృష్ణ (1978). వీటిలో తోడికోడళ్లు తరువాత






వచ్చిన సినిమాలలోని కొన్ని మంచి పాటలను ఇక్కడ గుర్తు చేసుకుందాం. ఈ రెండు దశాబ్దాలలో కొసరాజు పాటలేని మధుసూదన రావు సినిమాలు చాలా అరుదుగా వచ్చాయి.

తోడికోడళ్లు సినిమాలో ఇతర రచయితలున్నా ఎక్కువ భాగం పాటలు కొసరాజే వ్రాసారన్న సంగతి ఇంతకుముందు చెప్పుకున్నాం. తరవాత వచ్చిన మాంగల్య బలం (1959) సినిమాలో ఇద్దరే కవులు - శ్రీశ్రీ అయిదు, కొసరాజు నాలుగు పాటలు వ్రాశారు. ఈ పంపకం కూడా చాలా పద్ధతిగా జరిగింది. సినిమా రెండు జంటల చుట్టూ తిరుగుతుంది. మొదటి /ప్రధాన జంట సావిత్రి, నాగేశ్వరరావు పాడుకునే పాటలన్నీ శ్రీశ్రీ వ్రాయగా, రెండో/హాస్య జంట రేలంగి, రాజసులోచన పాటలు, అలాగే మరొక



చెక్కిలి మీద చెయ్యి చేర్చి చిన్నదాన!
నీవు చింతపోదు వెందుకే యింతలోన
నీ చిక్కులన్ని తీరిపోయె చిటికలోన

చేసిన మేలు మరువలేను చిన్నవాడ!
నీకు చేతులెత్తి మొక్కుతాను వన్నెకాడ!
నా జీవితమ్మె మారిపోయె నేటితోడ

ఆడదాని బ్రతుకంటె తీగవంటిది
బాగ నీరుపోసి పెంచుకుంటె సాగనంటది
మొగతోడు వుంటేనే జోరుగుంటది
అది మూడు పూలు ఆరు కాయలౌతుంటది ॥చెక్కిలి॥

చదువూ సంధ్యాలేని చవటనుగానోయ్
నీ చాతుర్యమంతా నే కనిపెడితినోయ్
మొగవారి నాటకాలు వినియుంటినోయ్
వారి మోజులెంత బూటకాలో తెల్సుకొంటినోయ్
॥చెక్కిలి॥

ఒంటిగానె బ్రతుకంత నడుపుకొందువా?
అబ్బ! జంటజోలి లేకుండ జరుపుకొందువా?
లోకులంటె కాకులని మరచిపోదువా
ఈ లోకమంటె లెక్కలేక ఎగిరిపోదువా ॥చెక్కిలి॥

ఊకదంపు నీతులన్ని ఆలకిస్తినోయ్
నీ ఊహలోని కటుకంత విప్పి చూస్తినోయ్
సూటిపోటి మాటలన్ని యికట్టిపెట్టవోయ్
ఇంక చాటుమాటు చూపులన్ని దాచిపెట్టవోయ్
॥చెక్కిలి॥

బిచ్చగత్తె పాట కొసరాజు వ్రాశారు.

రేలంగి, రాజసులోచన కోసం కొసరాజు వ్రాసిన మంచి హాస్యగీతం 'చెక్కిలి మీద చెయ్యి చేర్చి చిన్న దాన...' సాహిత్యం చూద్దాం.

పాట మొదట్లో ఆమె అతనంటే ఎంత గౌరవం చూపుతుందో అతను తన అతిచనువు ఆకతాయి మాటలతో దాన్ని ఎలా పోగొట్టుకుంటాడో కథాను గుణంగా ఈ పాట చూపిస్తుంది. మొదట్లో ఆమె 'చింతపోయి' ఉండటం చూసి హుషారు చేద్దామని అతను అలా మాటలు కలిపాడు అని కూడా అనుకోవచ్చు. ఏమైనా ఇది వారిద్దరికీ వింటున్న మనకీ సరదాగానే ఉంటుంది. ప్రతి చరణంలోనూ అంత్య ప్రాసలు విధిగా పాటించడమే కాక మూడు పూలు ఆరు కాయలు, ఊకదంపు నీతులు, సూటిపోటి మాటలు మొదలైన నుడికారాలు, 'జంటజోలి లేకుండ జరుపు కుంటవా' వంటి కొసరాజు మాత్రమే వ్రాయగల వాక్యాలు ప్రత్యేకించి చూడండి.

వీరిమీదే చిత్రించబడ్డ మరో ప్రజాదరణ పొందిన పాట 'మై డియర్ మీనా...', దాదాపు పైపాటకు కొన సాగింపుగా అనిపిస్తుంది. మచ్చుకి రెండు చరణాలు, వాటిలో పైపాటలాగే చరణాల్లో విధిగా పాటించబడిన అంత్యప్రాస చూడవచ్చు.



*మై డియర్ మీనా! మహామంచిదానా!*
*వీలుచిక్కేనా? నేటికి జాలికల్గెనా*

*మైడియర్ సారూ! అహ తగ్గించు జోరు*
*నవ్విపోతారు నల్గురు నవ్విపోతారు*

*పస్తులైనా వుండి కాపాడతాను*
*ప్రాణమైనా నీకు ధారపోస్తాను*
*పూలలోనా బెట్టి పూజజించుతాను*
*నీళ్లలోనా ముగ్గి బాస జేస్తాను ॥మై డియర్॥*

*కొత్తగా నీ పైత్యమేముందిలే*
*కుర్రాళ్లకీ వెర్రి సహజమ్ములే*
*ఈరోజుకీ గొడవ చాలించులే*
*తీరికగ నీ గోల వింటానులే ॥మై డియర్॥*

రాజసులోచన, మరో నర్తకి కలిసి అభినయించే నృత్యగీతం 'ఔనంటారా మీరు కాదంటారా' లోక రీతుల మీద కొసరాజు విసురులతో, మంచిని ప్రబోధిస్తూ ఈసరికి మనం ఊహించే సరళిలోనే సాగినా దీనిలో చిన్న తమాషా చేశారు ఆయన. అదే మిటో తెలియాలంటే ఈ పాటలోని కొన్ని చరణాలు చూడాలి.

రెండో నర్తకి అడ్డదారుల్లో పదవులు సాధించి అవినీతికి పాల్పడ్డ ప్రజావంచకుల గురించి, ఘరానా దొంగల గురించి పాడుతుంది. నేటి సమాజంలో కూడా ఇటువంటి వారెందరోనన్న సంగతి తెలిసిందే. మీనాక్షి (రాజసులోచన) పాడిన చరణాలు కూడా పైకి ఇదే మాదిరిగా సంఘంలోని పోరంబోకు జల్సారాయుళ్ల గురించి అనిపిస్తాయి. సినిమా చూస్తే తెలిసే సంగతి, ఆమె వాగ్బాణాలన్నీ ఎదురుగా కూర్చున్న కైలాసం (రేలంగి)కి తగుల్తూ ఉంటాయి. అతను ఉలికి ఉలికి పడుతూ భుజాలు తడుముకుంటూ ఉంటాడు. వారి

*ఔనంటారా! మీరు కాదంటారా!*
*ఏమంటారు? వట్టి వాదంటారా?*
*పేరుకు మాత్రం మీరు పెద్దమనుషులంటారు*

*ముత్తాతల అర్జనతోటి మొనగాళ్లుగ పోజులు వేసి*
*సూటుబూటు నీటుగ తొడిగి, సొత్తంతా క్షవరం చేసి*
*కష్టం తెలలియక గాలికి తిరిగే కబుర్లరాయుళ్లున్నారంటే*
*॥ఔనంటారా॥*

*ఎంతెంతో ఆశ్రయించి నయమ్ముగ ప్రజలను మురిపించి*
*బలెబలె పదవుల సాధించి హుషారుగ పైసా గడియించి*
*ప్రజలంటే మరచి తమ స్వార్థం చూచే ప్రజావంచకులు*
*వున్నారంటే ॥ఔనంటారా॥*

*ఎన్నెన్న ఆశలతోటి ఉన్న ఆస్తి బేరంపెట్టి*
*తలిదండ్రులు పంపబట్టి సరదాగా సిగరెట్ పట్టి*
*కాఫీహోటల్ కాతా పెడుతు చదువుకు సున్నా*
*చుడతారంటే ॥ఔనంటారా॥*

*డాబైన వేషమేసి పసందుగ టీపార్టీల్ చేసి*
*పైవాళ్లను జేబులోనవేసి ప్రజాధనమంతా భోంచేసి*
*మోసాలు చేసి జగమంతరోసి పెనుముద్ర పడ్డ*
*ఘనులున్నారంటే ॥ఔనంటారా॥*



పాత్రల నైజాలు, వారిమధ్య వేళాకోళాలు వారి యుగళ గీతాల్లోనేగాక ఈ పాటలో కూడా ప్రవేశపెట్టడం కొస రాజు చేసిన తమాషా. ఇంత అవగాహనతో పాటలు వ్రాయడం చాలా అరుదుగా, అదీ మొత్తం రచనంతా ఒంటిచేత సాగితేనే కనబడుతుంది. హాస్యజంట కోసం ఇంత శ్రద్ధ కొసరాజు గాబట్టే తీసుకున్నారని చెప్పవచ్చు.

మాంగల్యబలం సినిమాకి కొసరాజు వ్రాసిన నాలుగో పాట ఒక నిందాస్తుతిలాంటి వెంకన్న భక్తిగీతం. పై పాటలలో జులాయి అబ్బాయిలు, ఘరానా పెద్ద

మనుషులు మీద ఉన్న గురి, ఈ పాటలో కుహనా భక్తుల మీద ఎక్కుపెట్టి వ్రాశారు కొసరాజు. 'తిరుపతి వేంకటేశ్వరా దొరా...' అన్న ఈ పాట కొన్ని లైన్లు చూడండి.

భక్తజనాలలో చాలామందిలో లేని ధర్మబుద్ధిని కొంత వేదనగా వేళాకోళంగా ఒకప్రక్క ఎత్తి పొడుస్తున్నా, మొదటి చరణం యతులు, ప్రాసయతి, అంత్యప్రాసల్తో చక్కగా సాగుతుంది. బొచ్చెలోన రాయి మార్చి బొచ్చెలోన గచ్చగాయ అనడం వల్ల వచ్చిన తూగు మరో అందమైన విషయం.

వెరసి మాంగల్యబలంలోని కొసరాజు పాటలన్నీ మంచి పాటలే. అర్థవంతంగా వైవిధ్యంగా పాత్రల మనస్తత్వాలకు దగ్గరగా బాగుంటాయి.

ఈ సినిమాకు శ్రీశ్రీ వ్రాసిన అయిదు పాటలు కొసరాజు వ్రాసిన నాలుగు పాటలు పోల్చి చూడటం కూడా సాహితీపిపాసులకు మంచి కసరత్తు. శ్రీశ్రీలో భావగీతాల మార్గకవితారీతుల సౌందర్యం, కొసరాజులో జానపద గేయ సాహిత్యరీతుల్లోని సౌరభం, రెంటి మధ్య వ్యత్యాసం భలే కనబడుతుంది. ఈ ఇద్దరు కవులనీ వారివారి నేపథ్యాలకు, నైజాలకు దగ్గరగా చూడటానికి మాంగల్యబలం పాటలు మంచి అవకాశం.

మరో సంగతి. రచనాపాటవంతో పాటు సావిత్రి, నాగేశ్వరరావు, ఘంటసాలల ఆకర్షణ తోడైన శ్రీశ్రీ పాటలు సూపర్‌హిట్స్ అయ్యి వాటిని ఈరోజుకీ తలచుకుంటున్నాము. ఎంత ప్రతిభ ఉన్న కవికైనా స్టార్ వాల్యూ అనేది ఎంత ఉపయోగపడుతుందో దృశ్య శ్రవణ మాధ్యమమైన సినిమాలో అదెంత ముఖ్యమో కూడా మాంగల్యబలం పాటల వల్ల తెలుస్తుంది.

తన సినీజీవితంలో ఎక్కువభాగం హాస్యపాత్రలకీ, అతిథి పాత్రలకీ, అంతగా ప్రాధాన్యత లేని పాత్రలకీ, ప్రదర్శన పాటలకీ, జానపదాలకీ పాటలు వ్రాయడంలో పరిమితమయిపోయారు కొసరాజు. ఇది ఒకరకంగా ఎదురీతే. అయినా తట్టుకుని అంత ఉత్తమ సాహిత్య సృష్టి చేయడం ఆయనకు కాబట్టి చెల్లింది. ఒక బాక్సాఫీసు సూత్రంగా కొసరాజు పాటను చివరి వరకూ నిర్మాతలు భావించడంవల్ల భుక్తికి లోటు లేకుండా కులాసాగా ఆయన జీవితం గడిచిపోయింది. నాయిక మీద, నాయకుడి మీద చిత్రించిన పాటలు కొంతవరకూ వచ్చినా అవి ఏ వ్యంగ్యగీతాలో, ప్రబోధ గీతాలో అయ్యేవి. జనసామాన్యానికి ఎక్కువగా నచ్చే ప్రేమ యుగళగీతాలు ఎక్కువగా మిగతా కవులకు వెళ్ళేవి. అవే ఎక్కువమందికి ఈరోజుకీ గుర్తుండే పాటలు గాబట్టి కొసరాజును కామెడీ కవిగానే ఎక్కువ మంది ఈరోజున అర్థంచేసుకుంటున్నారని ఆయనకు రావలసినంత గుర్తింపు రాలేదని నా విశ్వాసం.

*తిరుపతి వెంకటేశ్వరా! దొరా!*
*నీవె దిక్కని నమ్మినానురా*
*ఉన్నవాళ్లు నీకోసం పుణ్యానికి వస్తారు*
*కడుపు చూపి యాచిస్తే కసరి తిట్టిపోస్తారు ॥తిరుపతి॥*

*మిట్టరాళ్ల దారిపోయి సిమెంటు రోడ్డు వెలిసింది*
*కాలినడక మారిపోయి కార్ల వసతి కలిగింది*
*వచ్చేపొయ్యే వారికెల్ల వసరు బాగ కుదిరింది*
*బిచ్చగాల్ల బొచ్చెలోన గచ్చకాయ పడింది ॥తిరుపతి॥*

*పొంగల్ పులిహోర బూంది అట్టు*
*చక్కెర ఎపొంగల్ వడలడ్డు బొబ్బట్టు*
*ఆరగించని నీ పేరున అర్పణ చేస్తుంటారు*
*ప్రసాదాలు వంతులేసి పంచుకొని తింటారు*



*నీకు మాకు సున్నయేనయో! నీవైనగాని*
*నిగ్గదీసి అడగవేమయో! ॥తిరుపతి॥*

*ఉన్నది చాలదని హుండీలో డబ్బువేసి*
*వరములెన్నో కోరుకుంటారు*
*మేము జానెడు పొట్టకని బిచ్చం ఎత్తామని*
*ఉరిమిచూసి తరుముకొస్తారు ॥తిరుపతి॥*

సందర్భం వచ్చింది కాబట్టి చెప్పుకోవలసిన మాట. సి. నారాయణరెడ్డి ఎక్కువగా హీరో హీరోయిన్ల డ్యూయెట్లు వ్రాసేవారు. ప్రత్యేకించి నిర్మాతలు ఆయనను పనిగట్టుకుని అటువంటి పాటలకు పిలిచే వారు. సినీకవిగా ఆయన స్థానానికి, ఆయన పాటల చిరస్థాయికి, గేయకవిగా ఆయన ప్రతిభకు తోడుగా ఈ తరహా పాటలకు ఉండే అదనపు ఆకర్షణలు సహాయం చేసాయనడానికి సందేహించక్కరలేదు.

## 2



**1961**లో వచ్చిన ఇద్దరు మిత్రులు అన్నపూర్ణా వారి (దర్శకుడు ఆదుర్తిగారి) అద్భుత చిత్రాలలో ఒకటి. సంగీతానికి మామూలుగానే పెద్దపీట వేసి ప్రసిద్ధ కవుల చేత పాటలు వ్రాయించే మధుసూదనరావుగారి అభిరుచికి సాలూరి రాజేశ్వరరావుగారి అమేయ ప్రతిభ తోడైంది ఈ సినిమాతోనే. శ్రీశ్రీ, ఆరుద్రలతో పాటు దాశరథి (మొదటి సినిమా) ఈ సినిమాలో పాటలు వ్రాశారు. అన్నీ గొప్ప పాటలే. ఈ సినిమాకు కొసరాజు ఒకే ఒక పాట వ్రాశారు. అది ఆయన అరుదుగా వ్రాసిన భక్తిగేయాలలో ఒకటై మిగతా పాటల్లాగే అత్యంత ప్రజాదరణ పొందిన 'శ్రీరామ నీనామ మెంతో రుచిరా...' అన్న పాట.

*శ్రీరామ నీనామమెంతో రుచిరా!*
*ఓరామ నీ నామమెంతో రుచిరా!*
*ఎంతో రుచి ఎంతో రుచి ఎంతో రుచిరా ॥శ్రీరామ॥*

*పాలు మీగడల కన్న పంచదార చిలకల కన్న*
*తప్పులు చేయుట మావంతు*
*దండన పొందుట మావంతు*
*యమ దండన పొందుట మావంతు*
*పాపం చేయుట మావంతు*
*దయ చూపించడమే నీ వంతు ॥శ్రీరామ॥*

*రాతినే యిల నాతిగ మార్చి కోతికే పలు నీతులు నేర్పి*
*మహిమలెన్నొ చూపిన దేవా మము బ్రోవ రాలేవా*
*॥శ్రీరామ॥*

*పవమాన సుతుడు బట్టు నీ పాదారవిందములకు*
*నీ నామ రూపములకు నిత్యజయ మంగళమ్*

భద్రాచల రామదాసు కీర్తన 'ఓ రామ నీనామ మేమి రుచిరా' నుంచి స్వల్ప మార్పులతో తీసుకున్న పల్లవికి కొసరాజు వ్రాసిన చరణాలు చాలా చిన్నవి. అసలు మొత్తం పాటే చాలా చిన్నది. అందులో కూడా చివరన వచ్చే మంగళం త్యాగరాజ స్వామిది. అయినా ఇది గొప్ప కొసరాజు పాటగానే నేను భావిస్తాను.

రామభక్త రామదాసుకీ (ఈ పాత్ర రమణారెడ్డి భలేగా చేశారు) భద్రాచల రామదాసుకీ మౌలికమైన తేడా ఉంది. భద్రాచల రామదాసు భక్తుడై జైలుకి వెళ్తే రామభక్త రామదాసు జైలుకు వెళ్లి భక్తుడౌతాడు. విడదలై వచ్చాక భక్తిభావం ఇంకా ప్రకోపించి ఇంట్లో తిండికి సరిగ్గా లేకపోయినా ఉన్నదంతా ఊడ్చి గుళ్లో రాముల వారికి భజనలు ప్రసాదాలతో కైంకర్యం చేస్తూంటాడు. ఇటువంటి హాస్యపు, చాదస్తపు, అమాయకపు భక్తుడు రాముడితో ఎలా మాట్లాడతాడో కొసరాజు నాలుగే లైన్లలో అద్భుతంగా పట్టుకున్నారు.



పాలు మీగడలకన్న పంచదార చిలకలకన్న రామనామం రుచి అని అనుపల్లవి కూడా ఆయన వ్రాసిందే. ఈ మాటల మాధుర్యం కేవలం రామభక్తులకే గాదు, ఎవరైనా ఆస్వాదించవచ్చు. హాస్యాన్ని వినోదాన్ని అందిస్తూనే భక్తితత్వానికి పూర్తి న్యాయం ఇంత చిన్న మాటల్లో చేయటం గొప్పతనం.

దీనికి రమణారెడ్డి అభినయంతో పాటు రసాలూరు రాజేశ్వరరావు బాణీ, మాధవపెద్ది వాణి, ఆదుర్తి చిత్రీకరణ కలిసివచ్చి అత్యంత ఆహ్లాదాన్ని ఇచ్చే పాటగా చేశాయి. మోహాన నవ్వు లేకుండా ఈ పాట చూడటం అసాధ్యం. రమణారెడ్డిగారికి ఆయన సినీజీవితంలో రేలంగికి ఉన్నన్ని పాటల్లేవు. వాటిలో ఇంతకంటే మంచి పాట ఆయనకు లభించిన దాఖలాల్లేవు.

ఇద్దరు మిత్రులు సినిమాలో ఆరుద్ర ఎక్కువ పాటలే వ్రాశారు. వేరే సినిమాలకి ఆయన వ్రాసిన రాముడి పాటలు చాలా ప్రసిద్ధం కూడా. ఆయన అందుబాటులోనే ఉన్నా కొసరాజుకు ఈ ఒక్క పాట ఇవ్వటం, అలాగే కొసరాజుకు మామూలుగా రావలసిన కామెడీ జంట పాటను ఆరుద్రకి ఇస్తే ఆయన 'చక్కని చుక్క సరసకు రావే' అనే మంచి పాట వ్రాయటం ఈ సినిమాలోని తమాషా.

## 3

దుక్కిపాటి వారి స్కూలులో పాటించే ఒక పద్ధతి, కథను బట్టి కళాకారులను ఎంపిక చేసుకోవడం. కవుల



విషయంలో (మొదటి సినిమా దొంగరాముడు మినహాయిస్తే) చూస్తే ఇప్పటి వరకూ చూసిన సినిమాలలో ఇది తెలుస్తూనే ఉంటుంది. వ్యవసాయం, పల్లె వాతావరణం ఎక్కువ ఉన్న తోడికోడళ్లు సినిమాలో ఎక్కువ పాటలు కొసరాజు వ్రాయడం; సెంటిమెంటు/ప్రేమ/వియోగం దానికి సమాంతర కామెడీ ట్రాక్ ఉన్న మాంగల్యబలం సినిమాలో శ్రీశ్రీ, కొసరాజు వ్రాయడం; యుగళ గీతాలకు ప్రాముఖ్యత ఉన్న ఇద్దరు మిత్రులులో ఆరుద్ర, శ్రీశ్రీ, దాశరథి దాదాపు అన్ని పాటలు



*శివ గోవింద - గోవింద*
*హరి గోవింద - గోవింద*

*సంతానమే లేక స్వర్గమే లేదని*
*చిట్టిపాపను తెచ్చి పెంచుకుంటారు*
*సంతు కలిగిందంటె చిట్టిపాపాయి గతి*
*శ్రీమతే రామానుజాయనమ:*

*తమ బాగుకోసమై తంటాలు పడలేరు*
*ఎదుటి కొంపకు ఎసరు పెడతారయా*
*పొరుగుపచ్చకు ఓర్వలేని వారి గతి*
*శ్రీమతే రామానుజాయనమ:*

*ఒరులకోసం త్యాగ మొనరించు వారొకరు*
*పరుల మోసం చేసి బ్రతుకువారింకొకరు*
*ఉపకారికే కీడు తలపెట్టు వారి గతి*
*శ్రీమద్రమారమణ గోవింద*

*కలిమిలేనన్నాళ్లు కలిసిమెలిసుంటారు*
*కలిమి చేరిననాడు కాట్లాడుకుంటారు*
*కలిమి పెంచే కాయకష్ట జీవుల పని*
*శ్రీమతే రామానుజాయనమ:*

*ఆనాడు శ్రీయోగి వీరబ్రహ్మంగారు*
*కాలజ్ఞానము బోధ చేసేరయా*
*ఈనాడు కొసవెర్రి వెంగళప్పామాట*
*అక్షరాలా జరిగి తీరేనయా* ॥శివగోవింద॥

వ్రాయడం, ఇలా. అలాగే సెంటిమెంటు, వేదన, అపార్థాలు ఎక్కువగా వున్న డాక్టర్ చక్రవర్తిలో ఎక్కువ పాటలు ఆత్రేయ వ్రాశారు.

(ఇద్దరు మిత్రులులో సావిత్రికి ప్రతిభకు తగ్గ పాత్ర లేక ఆవిడకు అవకాశం ఇవ్వకపోవడం కూడా దీనికి ఉదాహరణే. ఆప్పటివరకూ అన్నపూర్ణావారి అన్ని చిత్రాలలో, ఇద్దరు మిత్రులు తరవాత వచ్చిన అన్న పూర్ణా వారి మూడు సినిమాల్లో ఆవిడ నటించారు.)

అదే విధంగా 1961లో వచ్చిన వెలుగు నీడలు చిత్రంలోనివి ప్రబోధాత్మక, ప్రేమ, తత్వ, ప్రదర్శన

*సరిగంచు చీరెగట్టి బొమ్మంచురైక దొడిగి*
*జలసాగ నాతో రాయే వయ్యారి రంగులబొమ్మ*
*సినిమాకు పోదంలేవే గయ్యాళి ముద్దులగుమ్మ*

*నిలపర చిన్నోడో నీ సోకు నీ ఠీకు*
*ఏడ నేర్చినావురో ఈ నీటు ఈ గోటు*
*మింగ మెతుకు లేదాయె మీసాలకు సెంటాయే*
*ఏటేటా బిడ్డాయె - ఓపిక వుడిగిపోయే*
*ఇంటో ఈగలమోత-బయట పల్లకి మోత ॥నిలవర॥*

*ఎహె! సంపాదన జేసుకోను సత్తవున్నదీ*
*సక్కనైన సుక్క నాకు పక్కనున్నదీ*
*సామి సల్లగాజూసి సంతు వున్నదీ*
*ఇంతకన్న సొర్గమంటె ఎక్కడున్నదీ*
*నిలపవె నా రాణీ - నీకేల భయమింక*
*ఆపవె బఠాణీ - అల్లిబిల్లి కూతలింక*

*కనంగానె యేమాయె గాలికి వదిలావాయె*
*బిడ్డలంటె పట్టదాయె చదువుగొడవ యెత్తవాయె*
*బండచాకిరీతో వాళ్ల బతుకే తెల్లారిపోయె ॥నిలపర॥*

*సంతానం పెరక్కుండ సూపుకుందామె*
*సంసారం సాగుమానం సేసుకుందామె*
*సిల్లరంత కూడబెట్టి దాచుకుందామె*
*పిల్లగోల్ల సదువులకు వాడుకుందామె*

*నిజమేనే రాణి నువ్వు చూపిన బాట*
*ఇంటానులేవే ఇక మీద నీ మాట*

*సంతోషమే - సంతోషమే*
*సింతలేని కాపురమే శ్రీరంగమే*
*ఆలుమగలు ఒక్కటైతే ఆనందమే*

గీతాలు- మాంగల్యబలంలోలాగా అన్ని పాటలూ శ్రీశ్రీ (6), కొసరాజు (3) పంచుకున్నారు.

నిర్మాతగా దుక్కిపాటి మధుసూదనరావు ఆలోచనల గురించి ఇక్కడ ఇంకొన్ని సంగతులు చెప్పు కోవచ్చు. సామాన్యంగా కథకు తగ్గవారినే ఎంచుకున్నా కళాకారులలో అంతర్గతంగా దాగివున్న ప్రతిభ పట్ల కూడా ఆయనకు ఖచ్చితమైన అంచనా ఉండేది. అక్కినేని అంతటి కథానాయకుడిని ఆయన దైవ మిచ్చిన అన్నగా, నాన్నగా తీర్చిదిద్దిన విధానం అనేక సందర్భాలలో నాగేశ్వరరావు స్వయంగా వెల్లడించారు. మొదటి సినిమా అమరసందేశం ఫెయిలైనా ఆదుర్తి సుబ్బారావులోని స్పార్క్ చూసి అన్నపూర్ణ సంస్థకు ఆయనను దర్శకుడిగా తీసుకున్నారు.

మధుసూదనరావుకు కళాకారుల ప్రతిభ పట్ల ఉన్న అంచనాకు మరో ఉదాహరణ, పైనచెప్పినట్లు ఇద్దరు మిత్రులులో రాముడిపాట కొసరాజుకీ, కామెడీ పాట ఆరుద్రకీ ఇవ్వడం. ఇటువంటిదే ఆత్రేయ ఎక్కువగా పాటలు వ్రాసిన డాక్టర్ చక్రవర్తిలో ఆయనకు రావాల్సిన మనసు పాట 'మనసున మనసై' పాట శ్రీశ్రీ వ్రాయడం, అదే సినిమాలో లెక్కప్రకారం శ్రీశ్రీ వ్రాయవలసిన విరహవీణ గీతం 'నీవులేక వీణా' ఆత్రేయ వ్రాయడం (ఇద్దరు మిత్రులులో శ్రీశ్రీ అమోఘ వీణగీతం 'పాడవేల రాధికా' గుర్తు తెచ్చు కోండి). ఈ పాటలన్నీ గొప్ప పాటలే. ఒక వైవిధ్యమైన పాటకు అవకాశమొస్తే ఆయా కవులు కూడా సవాలుగా తీసుకుని వ్రాసారా అనిపిస్తుంది.

ఆన్నపూర్ణా సంస్థలో పాటించిన మరో సత్సాంప్ర దాయం ఆ సంస్థలో పనిచేసిన వారికి ప్రతిభకు తగ్గట్టు ప్రమోషన్‌లాగా పోనుపోను మరింత ప్రాధాన్యత గల పాత్రలు ఇవ్వడం. తోడికోడళ్లులో వాంప్ వేషం వేసిన రాజసులోచన మాంగల్యబలంలో రెండో హీరోయిన్‌గా, తర్వాత ఇద్దరు మిత్రులులో హీరోయిన్‌గా వేయడం ఇటువంటిదే. అలాగే వాహినీలో శబ్దగ్రాహక వృత్తిలో ఉన్న కె. విశ్వనాథ్ అన్నపూర్ణ సంస్థలో సహాయ దర్శకుడిగా మొదలుబెట్టి అక్కడే దర్శకుడిగా మారి తన ఉజ్జ్వల భవిష్యత్తుకు సోపానాలు నిర్మించుకోవడం తెలిసిందే.



YOUR DAY ... YOUR VISION

Razberry's

*Making Moments Memorable*

Weddings • Sweet 16

Social Events • Corporate Events

\Razberrys.Banquet.center

834 State Rt 12
Flemington, NJ, 08825
908-782-2379 • 908-399-9459
www.razberrys.net



**Lakshmi S Moparthi**

**Financial Professional**

**CA Ins. LIC. # OK79772**

NEW YORK LIFE



**New York Life Insurance Company**

379 Thornall St.8th Floor
Edison,NJ 08820

B: 732 789 9677 B : 732 494 5300

F: 732 744 0644

Lmoparthi@ft.newyorklife.com
www.lakshmim.com



**పుస్తక సమీక్ష**

ఫణి ప్రసన్నకుమార్






# పాఠకుల మనసును దోచే క్రీడాకథ

కస్తూరి మురళీకృష్ణ, కోడీహళ్లి మురళీమోహన్‌ల సంయుక్త సంపాదకత్వంలో వెలువడిన నాలుగవ కథా సంకలనం యిది. రైలు కథలు, దేశభక్తి కథలు, తెలుగు కథలలో గాంధీ మహాత్ముడు కథా సంక లనాల లాగానే ఈ సంకలనాన్ని కూడా వైవిధ్య భరితమైన కథలతో ప్రకటించారీ సంపాదక ద్వయం.

క్రీడలు కేంద్ర బిందువుగా కలిగిన ఈ పుస్తకం లో 23 కథలున్నాయి. ఇవి 1935-2018 సంవత్సరాల మధ్యకాలంలో రచింపబడినవి. క్రికెట్టు, చదరంగం, టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్, రెజ్లింగ్, కేరమ్స్ మొదలైన క్రీడలే కాక గాలిపటాల ఆట, చెడుగుడు, బంతాట వంటి గ్రామీణ క్రీడలు, తాయ్ చి వంటి మార్షల్ ఆర్ట్స్ మొదలైన క్రీడలు ఆత్మగా కలిగిన కథలు సంపా దకుల కృషిని తేటతెల్లం చేస్తాయి.

క్రీడలు అనేవి మానవ జీవితంలో ఒక ప్రధాన భాగం. బాల్యం నుండే మనకు ఆటల ప్రస్థానం ప్రారంభమౌతుంది. ఇవి శారీరక, మానసిక వికాసానికి దోహదపడతాయి. నియమ నిబంధనలకు లోబడి జీవించడాన్ని నేర్పిస్తాయి. గెలుపు ఓటములను సమంగా స్వీకరించే తత్వాన్ని అలవాటు చేస్తాయి. ప్రణాళికాబద్ధమైన జీవనాన్ని సాగించడానికి ప్రేరణను ఇస్తాయి. ఆరోగ్యాన్ని, చురుకుదనాన్ని ప్రసాదిస్తాయి. ఇటువంటి క్రీడారంగంపై తెలుగు కథలు చెప్పుకోదగిన స్థాయిలో వెలువడలేదని ఒప్పుకోవాలి. మొత్తం కథా వాఙ్మయంలో వీటి సంఖ్య ఒక శాతం కన్నా తక్కువే వుంటుంది. ఇంత పరిమిత సంఖ్యలో వున్న కథల నుండి ఆణిముత్యాల వంటి మేలిమి కథలను ఎంపిక చేశారు సంపాదకులు.

చిన్న పిల్లలకు ఆటవస్తువులు కానీ, ఆడుకునే వారుకానీ లేకపోతే అందుబాటులో వున్న వస్తువుల తోనే ఆడుకునేందుకు ప్రయత్నిస్తారని భూపాల్ వ్రాసిన అదీ అటే అనే కథ చెబుతుంది. కవికొండల వెంకటరావు కథలో ఆటలకు నాగరికత, వయసులతో నిమిత్తం లేదని, నాగరీకులైనా పల్లెటూరి వారితో, పెద్దవారైనా పిల్లకాయలతో ఆడుకోవచ్చని తెలుస్తుంది. కావలసినదల్లా ఆసక్తి, అభిరుచి మాత్రమే.




**క్రీడాకథ**
**కథా సంకలనం**
**సంపాదకులు**
**కస్తూరి మురళీకృష్ణ**
**కోడీహళ్లి మురళీమోహన్**
**పుటలు:176 వెల:100**
**ప్రతులకు**
**సాహితి ప్రచురణలు,**
**33-22-2, చంద్రం బిల్డింగ్స్**
**సి.ఆర్.రోడ్, చుట్టగుంట**
**విజయవాడ**

'మనకు ఆటను ఆనందించడం ముఖ్యం. ఎవరు బాగా ఆడతారో వారిని అభినందిద్దాం. ఆటలో తమ పర అనే బేధాలు చూడకూడదు,' ఒక పాత్ర ద్వారా సందేశమిస్తుంది చిలుకూరి దీవెన వ్రాసిన కథ. అన్ని రంగాలలో దళితులను అణచివేసే ప్రయత్నం జరుగుతున్నట్టే క్రీడారంగంలో కూడా జరుగుతోంది అనేది రచయిత్రి చెప్పదలచింది ఈ కథలో.

తాయ్ చి మాస్టర్ అనేది మార్షల్ ఆర్ట్సుకు సంబంధించిన కథ. ఇది ప్రత్యర్థిపై గెలవడానికి అను సరించాల్సిన వ్యూహాలను చక్కగా వివరిస్తుంది.

పాయింటు రాలేదనే కోపంతో టెన్నిస్ రాకెట్‌ను విరిచి కోపం ప్రదర్శించే అభి ఆ టెన్నిస్ బ్యాట్ల తయారీ వెనుక వున్న మానవ శ్రమను తెలుసుకున్న తర్వాత మారిపోయి ఆ క్రీడలో రాణిస్తాడు సాయి బ్రహ్మానందం గొర్తి వ్రాసిన లవ్ ఆల్ అనే కథలో. ఆటలో నెగిటివ్ యాటిట్యూడ్ మంచిది కాదని ఈ కథ నిరూపిస్తుంది.

సమాజపు కట్టు బాట్ల వల్ల క్రీడాకారిణిగా రాణించాలనే తన కోరిక తీరకపోయినా తన ఆశయాన్ని తన కూతురు ద్వారా నెరవేర్చుకున్న పల్లవి కథ ఆమె గెలిచింది.

అయాచితం స్పందన రచించిన ఈ కథ 'నిజమైన క్రీడా కారుడు ఆటల్లో ఒక్కసారైనా ఖచ్చితంగా ఓడిపోతాడు. కానీ జీవితంలో కాదు,' అనే సందేశాన్నిస్తుంది.

హింసను, అమానుషత్వాన్ని ఆస్వాదిస్తూ వేలంవెర్రిగా పోటీలను చూసే ప్రజల మానసిక స్థితిని ఎన్నార్ చందూర్ తన కుస్తీల వినోదము అనే కథలో వివరిస్తాడు.

జంపన పెద్దిరాజు వ్రాసిన ఫాల్ ఫాల్ కథలో గ్రౌండును తయారుచేసేవారి కష్టాలను చూసిన క్రీడాకారిణి మానసిక సంక్షోభం వర్ణించబడింది.

క్రీడాకారుడు ఉచ్ఛస్థితిలో ఉన్నప్పుడు లభించే గౌరవ మర్యాదలు, క్రీడలలో స్థానం కోల్పోయాక లభించవని తెలిపే కథ యర్రంశెట్టి శాయి వ్రాసిన అవుట్.

దాదాపు ఇలాంటి అంశాన్నే మరో కోణంలో చూపుతుంది టాస్ అనే యండమూరి వీరేంద్రనాథ్ కథ. ఈ కథలో సునీల్ గవాస్కర్, గుండప్ప విశ్వనాథ్, చంద్రశేఖర్, మొహిందర్ అమర్నాథ్, సయ్యద్ కిర్మానీ, మైకేల్ హోల్డింగ్, గ్రీనిడ్జ్, హెయిన్స్, క్లైవ్ లాయిడ్, వివిన్ రిచర్డ్స్,ఆండీ రాబర్ట్స్, గార్నర్ వంటి నిజమైన వ్యక్తులు పాత్రలుగా కనిపించడంతో పాఠకులను ఆకర్షిస్తుంది.

చదరంగంలో ఓడించినందుకు జమీందారు కూరెళ్ల శాస్త్రులను ఉద్యోగం నుండి తొలగిస్తాడు తోసిరాజు అనే కథలో.

ఆటను ఆటగా చూడలేని అహంభావుల మనస్తత్వాన్ని యామిజాల పద్మనాభ స్వామి వ్రాసిన ఈ కథ చూపిస్తుంది.

దామా గోవిందరావు వ్రాసిన నా ఒలింపిక్ కల కథ వ్యంగ్యాత్మకంగా ఉండి ఒలింపిక్స్‌లో పతకాలను సాధించాలనే భారతీయుల కలను ప్రతి ఫలిస్తుంది. ఈ కథ వ్రాసి ఎనభై యేళ్లు దాటినా నేటికీ ఇది తీరని కోరిక గానే మిగిలిపోయింది.

చాగంటి తులసి మాంజాదారం కథలో తినడానికి తిండి లేక పోయినా పిల్లల ఆనందానికి అప్పు చేసి మరీ గాలి పటాలను ఎగురవేసే మామయ్య పాత్ర కనిపిస్తుంది.

హాకీ ఆడమని హాకీ స్టిక్ కొనిస్తే హాకీ తప్ప దానిని అన్నిరకాలుగా వినియోగిస్తున్న కొడుకుని మందలించి క్రికెట్ ఆడమని క్రికెట్ బ్యాట్ కొనిస్తాడు తండ్రి. అయితే  ఆ కొడుకు క్రికెట్ బ్యాటుతో హాకీ ఆడడం చూసి తండ్రి తల పట్టుకుంటాడు వసుంధర వ్రాసిన అబ్బాయి హాకీ ఆడాడు అనే హాస్యకథలో.

క్రికెట్ అంటే ద్వేషించే శివకామేశ్వరమ్మ ఒకసారి టి.వి.లో క్రికెట్ చూడడంతో ఆ ఆటపట్ల మోజును పెంచుకోవడం కె.కె. రఘునందన వ్రాసిన క్రికెట్... క్రికెట్... అనే హాస్యకథలో కనిపిస్తుంది.

ఆటల్లో అప్పుడప్పుడు ప్రదర్శించే ప్రతిభకు పతకాలు ఇచ్చి గౌరవించే మనం రోజూ బరువులు మోస్తూ జీవితాన్ని గడిపే శ్రామికుల శ్రమను గుర్తించం అనే సత్యాన్ని రాస్తాడు గోపాలకృష్ణ కథలో చదువుతాము.

క్రీడలలో లీనమై చుట్టుపక్కల జరిగే వాటిని మరిచిపోయి, ఏమీ పట్టించుకోకుండా క్రీడలే సర్వస్వం అని భావించే వారికి సంబంధించిన కథలు కేరంబోర్డ్, టెన్నిస్ టోర్నమెంటు, చదరంగం మరియు సాహసక్రీడ. ఈ కథల్లో మొదటి మూడు కథలలో ఉన్మాదస్థితి నుండి వారికి జీవితంలో జరిగిన నష్టాన్ని సూచిస్తే నాలుగవ కథ మాత్రం ఈ ఉన్మాదాన్ని సకారాత్మకమైన దిశలో చూపిస్తుంది.

ప్రత్యర్థిపై క్రీడలలో గెలవడానికి హద్దులు దాటి వారిని హత్య చేయడానికి సైతం ప్రయత్నించే వారిని గురించి మల్లాది వెంకటకృష్ణమూర్తి వ్రాసిన చదరంగంలో హత్య,

కస్తూరి మురళీకృష్ణ వ్రాసిన మర్డర్ కాని మర్డర్ కథలు వివరిస్తే క్రికెట్ బెట్టింగులలో పందెం కాసి సర్వస్వం కోల్పోయిన అభాగ్యుని కథను పి. బాల రచించిన పందెం కథ మన కళ్ల ముందుంచుతుంది.

ఈ కథలను ఐదు విభాగాలలో విభజించారు సంపాదకులు. తొలి రెండు కథలను నాంది, ప్రస్తావనలుగా పేర్కొన్నారు. బహుశా పాఠకులకు తమ కిష్టమైన విభాగంలోని కథలను ముందు చదువు కోవడానికి వీలుగా ఈ విభజనలు చేసివుంటారు. అయితే ఈ వర్గీకరణలు అవసరం లేదనిపిస్తుంది. ఎందుకంటే కొన్ని కథలు రెండు మూడు విభాగాలలో ఒదుగుతాయి. ఈ కథలు వ్రాసిన వారిలో లబ్ద ప్రతిష్టులైన వారే కాకుండా పాఠకలోకానికి అంతగా పరిచయం లేని కథకులు కొందరు ఉండటం గమనార్హం. అలాంటి వారిని గూర్చిన సంక్షిప్త పరిచయం ఆయా కథల చివర ఇచ్చి వుంటే వారి గురించి మరింత తెలుసుకునే అవకాశం వుండేది.

ఈ కథా సంకలనం క్రీడారంగంపై తెలుగులో విస్తృతంగా కథలు రావడానికి ప్రేరణ నిస్తుంది. ఈ సంపాదకద్వయం నుండి ఇలాంటి కథాసంకలనాలను పాఠకులు మరిన్ని ఆశించడంలో తప్పు లేదు.

కథా సంకలనాల ప్రచురణలో చరిత్ర సృష్టిస్తున్న ఈ ఇరువురికీ అభినందనలు.

VISITORS PLAZA
Visitors Medical Insurance Experts

# Medical Insurance For Visitors to USA



Visitor insurance for USA visitors and international travelers provides health, accidents & travel insurance coverage for USA Most suitable and best visitor insurance, for USA visiting parents, relatives & business travelers to USA on visitor / business B1 B2 Visa.

## OUR SERVICES

- USA VISITORS INSURANCE
- INTERNATIONAL TRAVEL INSURANCE
- SCHENGEN/EUROPE INSURANCE
- INTERNATIONAL STUDENT INSURANCE
- TRIP CANCELLATION INSURANCE
- NEW IMMIGRANT INSURANCE



info@visitorsplaza.com | www.visitorsplaza.com
1.800.610.2567



UNDAVALLI
CONSTRUCTIONS

# PAY 10% NOW

# 0% INTEREST TILL POSSESSION

**668 LUXURY APARTMENTS**

**~~2 Bhk~~, 3 Bhk, 4 Bhk & 4 Bhk Duplex from 1200 SFT – 4160 SFT LUXURY FLATS**

APRERA APPROVED



## JUST A FEW MINUTES DRIVE FROM VIJAYAWADA AND AP SECRETARIAT

Club House / Swimming Pool / Kids Pool / Multi-Purpose Function Hall / Mini Theatre
Amphitheatre / Cafeteria / Well Equipped Gymnasium / Aerobics / Meditation Hall / Jogging Track
Yoga Room / Health Spa / Children's Play Area / Outdoor Cricket Court / Basket Ball Court
Badminton Court / Shuttle Court / Elder Parks / Squash Court / Table Tennis / World Class Sports









Design By CREATIVE ETHICS.COM

SRIVALLI
PRAVAS
*Your Heaven on Earth*

# LETS YOUR DREAMS COME TRUE

## on VJA - GNT National Highway at KAZA TOLL PLAZA

**Bank Loans Available**

**+1 314 256 9132 (USA) 88 99 11 8888 (INDIA) sales@ucpl.io www.ucpl.io**